Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 72
గురువారం
ఆగస్టు,24,2023

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఆగమాగం కావొద్దు...

### ఎన్నికల్లో ప్రజలు ధీరత్వాన్ని ప్రదర్శించాలి..

### మెదక్ జిల్లాకు సీఎం కేసీఆర్ వరాల జల్లు



**మెదక్:** ఇప్పుడు ఎన్నికలు వచ్చేశాయి.. ఎన్నికలు రాగానే వడ్ల కల్లల వద్దకు అడుక్కుతినే వారు వచ్చిన ట్లు చాలా మంది బయ ల్దేరుతారు అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికలు వస్తే ఆగమాగం కావొద్దు. ఎలక్షన్లు వచ్చిన సమయంలో ప్రజలు తమ ధీరత్వాన్ని ప్రదర్శించాలి. నిజమేంది.. వాస్తవమేంది.. ఎవరు ఏం మాట్లాడుతున్నారు. నిజమైన ప్రజా సేవకులను గుర్తించినట్లు అయితే బ్రహ్మాండమైన ఫలితాలు వస్తాయి.



నా జీవితం

## ధన్యమైంది

- ప్రధాని మోడీ

న్యూఢిల్లీ

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) సరికొత్త చరిత్ర సృష్టించింది. చంద్రుడి దక్షిణ ధృ వంపై చంద్రయాన్-3 విజయవంతంగా అడుగుపె ట్టింది. దీంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. చంద్రయాన్ బృందం, ఇస్రో శాస్త్రవేత్తలను ప్రధాని నరేంద్రమోడీ అభినం దించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "చంద్ర యాన్-3 విజయంతో నా జీవితం ధన్య మైంది. భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ క్షణం కోసం ఎన్నో ఏళు గా ఎదురుచూశా. ఈ అద్భుత విజయం కోసం 140 కోట్ల ప్రజలు ఎదురు చూశారు. చంద్రయాన్ విజయం నవభార త జయ ధ్వానం. ఈ విజయం దేశం గర్వించే మహత్తర క్షణాలు. చంద్రయాన్ విజయం నవభారత జయ ధ్వానం. బ్రిక్స్ సమావేశాల్లో ఉన్నా నా మనసంతా చంద్రయాన్‌పైనే ఉంది. ఈ క్షణం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూశా. భారత్ సరికొత్త చరిత్ర సృష్టిం చింది. అమృత కాలంలో తొలి ఘన విజ యం. ఇప్పటివరకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై ఏ దేశమూ చేరుకోలేదు. మన శాస్త్రవేత్తల కఠోర శ్రమవల్లే ఈ విజయం సాధించగలిగాం. భారత్ సాధించిన ఈ అద్భు త విజయం ఒక్క మన దేశానిది మాత్రమే కాదు ఈ విజయం దేశం గర్వించే మహత్తర క్షణా లు.



## మామా వచ్చేశాం....

### జాబిల్లిపై అడుగుపెట్టిన

# చంద్రయాన్-3

- చంద్రయాన్-3 ల్యాండింగ్ విజయవంతం,
- దక్షిణ ధ్రువంపై తొలి అడుగు మనదే!
- చంద్రుడిని ముద్దాడిన విక్రమ్ ల్యాండర్
- దక్షిణ ధ్రువంపై అడుగు పెట్టి చరిత్రపుటల్లోకి భారత్
- చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగా భారత్
- చంద్రయాన్ 3 లో విజయం సాధించిన గరిడేపల్లి ఆడపడుచు

బెంగళూరు

పున్నమి నిండు చందమామ సొగసు చూస్తూ వేల ఏళ్లుగా మురిసిపోయిన భారతావని మనసు.. ఇప్పుడు గర్వంతో ఉప్పొంగిపోతోంది. నెలరాజు గుట్టు విప్పేందుకు నింగిలోకి దూసుకెళ్లిన మన చంద్రయాన్-3 విజయగీతిక వినిపించిం ది.

140కోట్ల మంది భారతీయుల కలల్ని నిజం చేస్తూ జాబి ల్లిపై అడుగు పెట్టింది. పదిహేనేళ్ల క్రితం చంద్రు డిపై నీరుందని తేల్చి విశ్వపరిశోధనల్లో కొత్త శ్వాస నింపిన భారత్.. ఇప్పుడు చంద్రయాన్-3తో జాబిల్లిపై ఎవరూ వెళ్లని దారుల్లో వెళ్లి.. ఎవరూ చూడని 'దక్షిణ' జాడల్ని ప్రపంచానికి చూపించింది. బుధవారం సాయంత్రం 6.03 గంటలకు ల్యాండర్ జాబిల్లిపై దిగ్విజయంగా కాలుమోపి.. భారత వైజ్ఞానిక సత్తాను ప్రపంచా నికి చాటిచెప్పింది. నాలుగేళ్ల కిందట చివరి క్షణాల్లో చెదిరిన కలను ఎలాగైనా సాకారం చేసుకో వాలన్న పట్టుదలతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ జులై 14న చంద్రయాన్-3 ప్రయోగా న్ని చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి దూసుకెళ్లిన బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం4 విజయవం తంగా భూకక్ష్యలోకి చేరింది. మరుసటిరోజు తొలిసారి దీని కక్ష్యను పెంచారు. ఇలా 18 రోజుల వ్యవధిలో దశలవారీగా అయిదు సార్లు కక్ష్యను పెంచా రు. అయి దో భూకక్ష్య పూర్తయిన అనంతరం.. జాబిల్లి దిశగా ప్రయాణానికిగానూ ఆగస్టు 1న 'ట్రాన్స్ లూ నార్ కక్ష్య'లోకి ప్రవేశపెట్టారు. అక్కడి నుంచి ఆగస్టు 5న విజయవం తంగా చంద్రుడి కక్ష్యలోకి చేర్చారు. క్రమం గా కక్ష్యలను తగ్గిస్తూ చందమామకు చేరువ చేశారు.

ఆ తర్వాత ఆగస్టు 17న ఈ వ్యోమనౌకలోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌తో కూడిన 'ల్యాండర్ మాడ్యూల్' ప్రొ పల్షన్ మాడ్యూల్ నుంచి విజయవం తం గా విడిపోయింది. సొంతంగా చంద్రుడి కక్ష్యలో పరిభ్రమిం చింది. ఆ తర్వాత రెండు సార్లు డీ-అర్బిట్ ప్రక్రియలు చేపట్టి ల్యాండర్‌ను జాబిల్లి ఉపరిత లానికి దగ్గర చేశారు. అలా బుధవారం సాయంత్రం 5.44 గంటల ప్రాంతంలో ల్యాం డర్ మాడ్యూల్.. ల్యాండిం గ్‌ను నిర్దేశించిన ప్రాంతానికి చేరుకుంది. ఈ క్రమం లోనే ఇస్రో.. ల్యాండింగ్ మాడ్యూల్‌కు ఆటోమేటిక్ ల్యాండింగ్ సీక్వెన్స్‌కమాండ్‌ను పంపించింది. ఈ క మాండ్‌ను అందుకు న్న ల్యాండర్ మాడ్యూల్.. తన కృత్రిమ మేధ సాయంతో సాఫ్ట్ ల్యాండింగ్ మొ దలుపెట్టింది.

## ప్రజలను వంచిస్తున్న కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు

### మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి ఆగస్ట్ 23 (ప్రజా మంటలు) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరిత హామీలతో, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుతున్నాయని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. తమ మాతృమూర్తి జయలక్ష్మితో కలిసి బుధవారం రోజున ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక బ్రాహ్మణ సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సంత్సరానికి 2 కోట్ల చొప్పున ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 9 సంత్సరాలకు 18 కోట్ల ఉద్యోగాలు భర్తీ చెయ్యకుండా హామీని విస్మరించిందన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్లలో గ్రూప్ 1 పరీక్ష పెడితే ఈ అసమర్థ ప్రభుత్వ నిర్వహణలో ప్రశ్న పత్రం లీక్ అయి కోచింగ్ తీసుకొని చదువుకున్న లక్షలాది మంది నిరుద్యోగులు మోస పోవడం జరిగిందన్నారు. యువతకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి 2018 లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆ హామీని అక్కడే వదిలివేయడం జరిగిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో చమురు

ధరలు తగ్గిన కూడా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరలు తగ్గించకుండా ఇష్టారీతిన ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం



కూడా ఆదాయం కోసం అని టాక్స్ తగ్గించకుండ పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కెసిఆర్ గారు కొత్తగా లక్ష రూపాయల రుణమాఫీ అని ముందుకు తీసుకురావడం జరిగిందని, వాళ్ళు చేసే మాఫీ కేవలం వడ్డీకే సరిపోతుంది, రుణ మాఫీ వడ్డీ మాఫీ పథకంగా మారిపోయిందన్నారు. ??ధాన్యం కొనుగోళ్ళ విషయంలో ఇటు మిల్లర్లు, అటు ప్రభుత్వం కుమ్మకై రైతులను మోసం చేయడం జరిగింది.స్థానికంగా ఉ న్న మంత్రి కొప్పుల ఈశ్వర్ గారికి మిల్లర్ల దోపిడి నుండి రైతులను కపాడాల్సిన బాధ్యత వారి పై ఉ ంది. కౌలు రైతుల విషయంలో కూడా వారికి రైతు బందు ఇవ్వము అని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది.కేవలం రైతు బందు ఇస్తు రైతులను ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తుంది. రైతు బందు కేవలం తాత్కలికంగా మేలు జరుగుతుందన్నారు. లక్ష 20 వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తే దానితోని ఇక్కడి ప్రాంతానికి ఒక్క ఎకరాకు నీరు అందించలేదని,

ఇక్కడ ఉన్న నీటి వనరులతో ఈ ప్రాంతానికి నీరు అందించిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నీళ్లు అందించే పని రాష్ట్ర ప్రభుత్వం చెయ్యాలని, కేవలం మెగా కంపెనీకి ప్రయోజనం చేకూర్చలని కాలేశ్వరం ప్రాజెక్టను నిర్మించడం జరిగిందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విభజన జరిగినప్పుడు మనకు గోదావరి ఉండి, బ్యారేజీలు ఉండి కూడా నీళ్ళు మనకు రావు, వెల్గటూర్ లో కాళేశ్వరం లింక్ పేరుతో ఏడు నుండి ఎనిమిది వందల ఎకరాల భూమిని రైతుల నుండి తీసుకొని ఇక్కడి నీటిని వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. 16వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ తో రాష్ట్ర ఏర్పాటు జరిగితే అది ఇప్పుడు 5లక్షల కోట్ల రూపాయల అప్పుతో ప్రభుత్వం నడుస్తోందన్నారు. దళిత బంధు,బిసి బంధు,మైనార్టీ బందు అనేవి ఊరికి ఒక్కరికో ఇద్దరికో కాకుండా నియోజకవర్గం లో ఉ న్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలన్నారు. ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనభట్ల దినేష్,వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్,బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు కుంట సుధాకర్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందేని మొగిలి,అసెంబ్లీ %చీూఖ×% అధ్యక్షులు శ్రవణ్, టౌన్ యూత్ అధ్యక్షులు అప్పం తిరుపతి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్ మరియు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఓ శ్రీనివాస్, సిబ్బంది, అర్చకులు స్వామి వారి శేష వస్త్రం తో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## తనవానిగా అక్కున చేర్చుకున్న ధర్మపురి ప్రజల రుణం తీర్చుకుంటా

### -సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి ఆగస్ట్ 23(ప్రజా మంటలు) : నియోజక వర్గాల పునర్విభజన కారణంగా స్థానికేతరుడనైన నాకు సంపూర్ణ మద్దతు తెలిపి, రాజకీయ ఎదుగుదలకు చేయూతను అందించిన ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఎంతో రుణ పడి ఉన్నానని, దానిని తప్పక తీర్చుకుంటానని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ భావోద్వేగంతో ఉద్ఘాటించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తన అభ్యర్థిత్వాన్ని ప్రకటింప చేసుకున్న అనంతరం తొలి సారిగా బుధవారం ధర్మపురి క్షేత్రంలో కనీవినీ ఎరగని స్వాగతాన్ని అందుకుని, దైవ పూజాదులలో సెంటిమెంట్ అనుసరించి, దైవ పూజాదులలో సతీమణితో కలిసి పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ మం త్రిగా పదవీ కాలంలో ప్రజలతో మమేకమై, సమస్యల సాధనకు కృషి సల్పానని, తనపై అచంచల విశ్వాస ముం చిన అధినేత కేసిఆర్ తిరిగి అభ్య ర్థిత్వం ఖరారు చేశారని, మళ్లీ ప్రజల దీవెనలు కోరుతున్నానన్నారు. దైవానుగ్రహ ంతో, సీఎం ఆశీస్సులతో దేవస్థానానికి 100 కోట్లు బడ్జెట్లో కేటాయింప జేశానని, మేజర్ ధర్మపురి పంచాయతీని పురపాలక సంఘంగా మార్చి ముందస్తుగా 50 కోట్లు



మంజూరు చేయించానన్నారు. మరోసారి ప్రజల ఆదరణ కావాలని, తనకు 7వ సారి అవకాశమిచ్చిన కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని కొప్పుల ఈశ్వర్, సహధర్మచారిణి స్నేహలతయుక్తంగా దర్శించి, స్వామి వారి ప్రత్యేక పూజాదు లలో పాల్గొన్నారు.

పునరుద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య, ఈఓ శ్రీనివాస్, ఈశ్వర్ దంపతులకు స్వామి, అమ్మవారల శేషవస్త్రాలు సమర్పించి, ప్రసాదాలు అంద జేసి, సన్మానించారు. అర్చకులు, వేద వైదికాశీస్సులు అందజేశారు.

రానున్న ఎన్నికలలో తన అభ్యర్థి త్వాన్ని 7వ మారు ఖరారు చేసుకుని, ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దైవ దర్శనానికి విచ్చేసిన కొప్పుల ఈశ్వర్ కు కనీవినీ ఎరగని స్వాగతం లభించింది. రాయపట్నం వద్ద స్వాగతించి అక్కడి నుండి ధర్మపురి వరకు వందలాది

ద్విచక్ర వాహనాలపై నాయకులు కార్యకర్తలు, మిన్నంటిన నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ధర్మపురికి నంది విగ్రహ కూడలి వద్ద స్వాగతం పలికి, దేవస్థానానికి తీసుకెళ్లారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.

## ప్రజానాడి




## కూకట్ పల్లి భూమి భూదాన్ యజ్ఞ బోర్డుదే

### అది ప్రభుత్వ భూమి కానే కాదు - భూదాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పై కూకట్ పల్లి ఎమ్మార్వో ఫోర్జరీ ఆరోపణ కేసును, పోలీసుల క్రిమినల్ కేసును కొట్టి వేసిన హై కోర్టు

హైదరాబాద్ ఆగస్ట్ 23 (ప్రజా మంటలు) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి గ్రామ సర్వేనెంబర్ 353, 354 లేని 24 ఎకరాల 26 గుంటల భూమి తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డుకు చెందిందని, అది ప్రభుత్వ భూమి కానే కాదని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చింది. తెలంగాణ భూధాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పై కూకట్ పల్లి ఎమ్మార్వో ఆర్.గోవర్ధన్ ఫోర్జరీ ఆరోపణలు చేస్తూ ఇచ్చిన పిటిషన్ పై కూకట్ పల్లి పోలీసులు 12-08-2022 నాడు నమోదు చేసిన క్రిమినల్ కేసును హైకోర్టు కొట్టి వేసింది. ఈ మేరకు జస్టిస్ జి అనుపమ చక్రవర్తి తీర్పునిచ్చారు.

కూకట్ పల్లి ఎమ్మార్వో గాని, కూకట్ పల్లి పోలీసులు గాని ఎలాంటి ప్రాథమిక విచారణ జరపకుండా తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి పై నిరాధార అభియోగాలు మోపడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. కూకట్ పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 353, 354 లోని 24 ఎకరాల 26 గుంటల భూమి భూదాన్ యజ్ఞ బోర్డుకు చెందిందేనని, ఈ భూమికి ప్రభుత్వానికి సంబంధం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ భూధాన్ యజ్ఞ బోర్డుకు చెందినదని, కానీ ఈ భూమిని ప్రభుత్వ భూమిగా చిత్రీకరించి కూకట్ పల్లి ఎమ్మార్వో గోవర్ధన్ ఫోర్జరీ ఆరోపణలు చేస్తూ, ప్రాథమిక విచార జరపకుండా భూదాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి పై కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం, కూకట్ పల్లి పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేయడాన్ని హైకోర్టు తప్పుపడుతూ ఈ కేసును కొట్టివేసింది.

## సామాజిక తత్వవేత్త బిఎస్ రాములు

# 75వ జన్మదినోత్సవం

జగిత్యాల ఆగస్ట్ 23 (ప్రజా మంటలు) : సామాజిక తత్వవేత్త బి ఎస్ రాములుగారి 75 జన్మదిన సభ సుప్రసిద్ధ రచయితలు, సాహితీ వేత్తలతో, సాహిత్యాభిమానులతో కన్నుల పండుగగా జరిగింది. బి ఎస్ రాములు వెలువరించిన ఆరు పుస్తకాలు ఆవిష్కరించబడ్డాయి. కాలువ మల్లయ్య, ఆడెపు లక్ష్మి పతి, నేటినిజం సంపాదకులు బైస దైవదాస్, నాళేశ్వర శంకరం, పద్మ పీఠం ఎడిటర్ కొక్కుల భాస్కర్, యం అనంతయ్య, జాజుల గౌరి, ప్రొఫెసర్, టి వెంకట రాజయ్య, రుద్ర శంకర్ తదితరులు పుస్తకాలు ఆవిష్కరించి ప్రసంగించారు. "అందరి ఇల్లు" తో ప్రసిద్ధులైన డాక్టర్ సూర్య ప్రకాశ్, సభను ప్రారంభించారు. ఆవిష్కరించిన పుస్తకాలు జీవన గమనం, కొత్త కోరికలు కథల సంపుటి, బౌద్ధం సోషలిజం మార్క్సిజం అంబేద్కరిజం, భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు, దరకమే ఐక్యవేదిక సృష్టించడం దళిత బహుజన సాహిత్య యుగం, గతితర్కం అంబేద్కరిజం మార్క్సిజం పుస్తకాలు ఆవిష్కరించారు.

# మాదక ద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం వివిధ శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలి




జగిత్యాల ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

జిల్లాలో మాదక ద్రవ్యాలు, గంజాయి వినియోగం వాటి యొక్క రవాణాని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ ని బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ గార్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాదకద్రవ్యాల, గంజాయి మహమ్మారిని అరికట్టేందుకు సంబంధిత శాఖలు తీసుకుంటున్న చర్యలతో పాటు మాదాక ద్రవ్యాల, గంజాయి ఎక్కువగా ఉపయోగించే హాట్ స్పాట్ లకు సంబంధించిన వివిధ అంశాలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....మాదక ద్రవ్యాల, డ్రగ్స్, గంజాయి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్, గంజాయిని అరికట్టేందుకు తీసుకున్న చర్యలను సమీక్షిస్తూ జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మారుతాయి అన్నారు. సమాజంలో నార్కోటిక్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల వినియోగం పెరుగుదల ఆందోళన కలిగించే విషయమన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడకం వల్ల అనేక దుష్ప్రభావాలున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు



దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం జిల్లాలో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మాదకద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమని అన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. గంజాయి, డ్రగ్ నేరస్థుల రికార్డులను మెయింటేన్ చేయడం జరుగుతుందని పదే పదే నేరాలకు పాల్పడుతున్న వారిపై పి.డి. యాక్ట్ లు పెట్టేలా చర్యలు తీసుకుంటునమని . కేసుల విచారణలో భాగంగా నిందితులను కోర్టులో శిక్షలు పడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. 2014 ను%శీ%డి 2023 సంవత్సరం వరకు గంజాయి కి సంబంధించి 59 కేసులు నమోదయ్యాయి ఇందులో 156 మ%శీ%ది ని అరెస్టు చేయడం తో పాటు 137. 328 కెజి ల గంజాయి ని,11 గంజాయి మొక్కలను సీజ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఎక్సైజ్ సూపరింటండెంట్ శ్రీధర్,ఫారెస్ట్ సూపరిండెంట్ గౌస్ ఖాన్, ఆర్డిఓ కోరుట్ల రాజేశ్వర్, డిఎస్పి వెంకట్ స్వామి, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సురేష్ కుమార్, హెల్త్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నారాయణ, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వంశీ చందర్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నరేష్, , డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, యూత్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ రవికుమార్, జేఎన్టీయూ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 సురక్షితంగా చేరుకోవాలని బీసీ నేతల పూజలు



జగిత్యాల ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

చంద్రయాన్-3 సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని జగిత్యాల అభయాంజనేయ ఆలయంలో బీసీ నేతలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. జాబిల్లిపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా దిగాలని కోరుతూ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందని, ఈ విజయంతో భారత్ విశ్వగురు స్థానం చేరుకుంటుందని వారు అన్నారు. చంద్రయాన్ -3 విజయవంతం కావాలని భారతీయ పౌరులతో పాటు ప్రపంచం మొత్తం ఆకాక్షింస్తోందని, దీని కోసం భారత్ లోని పలుచోట్ల ప్రజలు కులమతాలకు అతీతంగా తమ ఇష్ట దైవాలను పూజిస్తున్నారని, ఈ క్రమంలో విక్రమ్ ల్యాండర్ ను విజయవంతంగా చంద్రుడిపై దిగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చింతల గంగాధర్ పాల్గొన్నారు.

## గణేశ నవదుర్గ మండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కోరుట్ల ఆగస్ట్ 23 (ప్రజామంటలు)



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గ మండలి నూతన కమిటీచే ఎన్నికల అధికారి వేముల రాజేశం ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల్ల శంకర్, సహాయ కార్యదర్శి పోతని రాజేశం, కోశాధికారి అడువాల ప్రభాకర్, మరియు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో గణేశ నవదుర్గ మండలి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలి అభివృద్ధికి మరియు త్రిశక్తి మాత ఆలయ అభివృద్ధికి, ఆలయ నిర్మాణానికి అందరి సహాయ సహకారాలతో నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన అన్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ నూతన కమిటీ కార్యవర్గానికి స్వీట్లు తినిపిస్తూ శాలువాలతో సన్మానించారు.

## తౌటం నాగలక్ష్మి ప్రథమ వర్ధంతి అన్నదానం



జనగామ ఆగస్టు 23 (ప్రజామంటలు)

తౌటం నాగలక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా తమ్ముడు జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ రాజ రాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ.... జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయం లో నిలువ నీడ లేని రోడ్ సైడ్ నివసిస్తున్న నిరాశ్రయులకు వృద్ధులు అనాథలకు ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా గత ఐదు సంవత్సరాలుగా అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ముందుండి నడిపిస్తున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ అభినందించారు.



భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ప్రవాస్ యోజన పర్యటనలో భాగంగా "ది లీడ్ ఎస్ఆర్కే స్కూల్" అధ్యాపకులతో ఉత్తరప్రదేశ్ మొహాలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, అద్యాపక బృందం కృష్ణ, అభి, శ్రీవిద్య, శ్వేత, మానస, స్వాతి, పద్మ, రవళి, రక్షిత, ఉ మామహేశ్వరి పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### -వైశ్య నాయకుల డిమాండ్



జగిత్యాల ఆగస్ట్ 23(ప్రజామంటలు)

ఆర్య వైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పేద వైశ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలని కోరుతూ జగిత్యాల పట్టణంలోని స్థానిక వర్తక సంఘ భవనంలో మహంకాళి రాజన్న జిల్లా ఆర్య వైశ్య హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఆధ్వర్యంలో మాజీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆర్య వైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమటాల శ్రీనివాస్ తదితరులు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో రాజన్న మాట్లాడుతూ.... మాకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీద ఆర్య వైశ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ. 2018 లో సీఎం కెసిఆర్ తెరాసా మెనిపెస్తోలో పెట్టీ ఇంతవరకు అమలు చేయలేదు వెంటనే అసెంబ్లీ ప్రత్యేక సావేశం ఏర్పాటు చేసి 2000 కోట్లతో చట్టబద్దంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 10 ఏండ్ల పాలనలో ఆర్యవైశ్యులకు చేసింది ఏమి లేదన్నారు. 6 శాతం జనాభా కలిగిన మాకు బి.ఆర్.యస్. పార్టీ ఓకే సీటు కేటాయించి 1.50/. జనాభా వున్న వెలమలకు 11 సీట్లు కేటాయించడం వైశ్యుల పై చిన్న చూపే అన్నారు.నిజామాబాద్ వైశ్య ముద్దుబిడ్డ బిగాల గణేష్ గుప్తా ను ఆర్య వైశ్య సమాజం గెలిపించు కొందాం అని .అవసరమైతే పార్టీలకు అతీతంగా గెలిపించుకుందాం అని రాజన్న చెప్పారు.కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీద ఆర్య వైశ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ 2.7.2023 రోజు మహంకాళి రాజన్నతో పాటు కమటాల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆర్య వైశ్య మహిళా అధ్యక్షురాలు జక్కు పద్మ తో పాటు మరో 20 మంది స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఒక రోజు నిరాహార దీక్ష చేయడం జరిగింది.. తదుపరి జిల్లాలోని 18 మండలాలలో ఎం.ఆర్.ఓ. లకు మెమొరనడాలు ఇవ్వడం .సెప్టెంబర్ 3 వ తేది లోపు సీఎం కెసిఆర్ కు లేదా చీఫ్ సెక్రెటరీ కి మరియు కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి, బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి మరియు టీడీపీ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ లకు వినతి పత్రాలు అందజేసి తదుపరి కార్యాచరణ ప్రణాళిక రూపొందిన్చుకుంటాము . మా సపోర్ట్ లేకుండా ఏ పార్టీ అధికారంలోకి రాదు అని మేము మహాత్మాగాంధీ వారసులం మేము అహింసా వాదులం ఓ.సి. లు నిరాదరణకు గురి అగుచున్నారు. 90 శాతం మార్కులు వచ్చినా మాకు నౌకరీ రాదు. నాడు ఐటీ రంగం అభివృద్ధి చేయక పోతే ఓ.సి. లు ఇంకా దుర్భరమైన స్థితిలో వుండే వారు.. కెసిఆర్ ఎన్నికల లోపు కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోతే మా ఆర్య వైశ్య సపోర్ట్ మీ పార్టీ వుండే అవకాశం లేదు అని పేర్కొన్నారు. ఈ పత్రిక విలేఖరుల సమావేశం లో కమటాల శ్రీనివాస్, కట్కూరి చంద్రమౌళి, గుండా నాగరాజు, జిల్లా ప్రకాష్, చింత శివకుమార్, బోనగిరి జగన్, బొల్లం పాపన్న, నూనె కుమార్, బి. రమేష్, యమ్సాని హనుమాన్లు, ఎలుగందుల కైలాసం, పల్లెర్ల వీరేశం, రేణిగుంట రాజేశం, ఏ. రమేష్, బొడ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



జనగామ ఆగస్టు 23 (ప్రజామంటలు)

జనగామ జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్ లో ఎమ్ఎస్పీ, ఎమ్ఆర్పిఎస్ అనుబంధ సంఘాల జనగామ మండల సమీక్ష బుధవారం నిర్వహించారు.ఎం.ఎస్. పి జనగామ మాండల ఇంఛార్జీ నిర్మలా భాస్కర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమీక్షలో మడిపెల్లి శ్యామ్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగలంతా ఏకతాటిపైకి వచ్చి వర్గీకరణ లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. దాంట్లో భాగంగా కమిటీ నిర్మాణాలను త్వర త్వరగా పూర్తిచేసి హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో సేవకులంతా సమిదల్లాగా పోరాటం చేయాలని ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో కమిటీలు వేసి మన ఐక్యతను చాటాలని మనల్ని మోసం చేస్తున్న ప్రభుత్వాలను ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోసం చేస్తున్న ప్రభుత్వాలకు చెంపపెట్టుగా హైదరాబాదులో జరిగే విశ్వరూపం మహాసభ ఉండబోతుందని, ఆ విశ్వరూప మహాసభ నా భూతో నా భవిష్యత్తు అనే విధంగా జరగబోతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జ్ బుంజూరు విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి జనగామ మండల కో ఇంచార్జ్ గద్దల కిషోర్ మాదిగ, సీనియర్ నాయకులు గుర్రం శాంసన్ మాదిగ, గువ్వల రవి మాదిగ, కంతి రాము మాదిగ, బక్క వివేక్ మాదిగ మిద్దపాక ఎల్లయ్య మాదిగ బక్క శ్రీనివాస్ మాదిగ ఎర్ర శాంసన్ మాదిగ, యాకయ్య మాదిగ, పొన్నగంటి బాలరాజు మాదిగ, మిద్దేపాక పరశు రాములు మాదిగ, యాఖరి బాలనర్సయ్య మాదిగ, కంది శంకర్ మాదిగ పాల్గొన్నారు.

## సాహిత్య వేత్త బిఎస్ రాములు పుట్టినరోజు పుస్తకాలు అందుకున్న కవి, గాయకులు జనగామ శంకర్



జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

సుప్రసిద్ధ సాహితీవేత్త బహుముఖ ప్రజ్ఞాశీలి, ప్రముఖ కథా నవలా రచయిత, బీసీ కమిషన్ తొలి చైర్మన్ బిఎస్ రాములు 75వ జన్మదిన మహోత్సవం హైదరాబాద్ ఆర్కే నగర్ లోని తన నివాసంలో కవులు కళాకారులు ఘనంగా నిర్వహించారు. ఇటీవల బిఎస్ రాములు రచించిన రచనలు ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు రచయిత జనగామ శంకర్ తాను చేసిన సాహిత్య,సాంస్కృతిక, కళారంగాల్లో చేసిన సేవలకు గాను బిఎస్ రాములు గ్రంధాలు రాములు దంపతుల చేతుల మీదుగా అందుకున్నారు. గ్రంథాలు అందుకోవడం ఆనందంగా ఉందని జనగామ శంకర్ అన్నారు.



తరిగొప్పుల నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన విన్నకోట నాగదివ్య. గతంలో హైదరాబాద్ సిఎల్ఆర్ ఆఫీసులో పని చేశారు.

## ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా బీజేపీ మండల శాఖ కార్యకర్తల సమావేశం




సారంగాపూర్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండల శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశములో కర్ణాటక ఎమ్మెల్సీ బి.జి.పాటిల్ బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావుతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ.శ్రావణి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బి.జి. పాటిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది అనే విషయం యావత్ భారత దేశం అంత చర్చించికుంటుంది. బిఆర్ఎస్ ప్రభుత్వంను గద్దె దించే సమయం అసనమైంది అని తెలిపారు.గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త యుద్ధానికి సిద్ధంగా ఉండాలి అని పిలుపు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ పరిపాలన యొక్క ఆవశ్యకతను తెలంగాణ ప్రజలు గుర్తించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్ బిజెపి నాయకులు డాక్టర్ శైలేందర్ రెడ్డి, పన్నాల తిరుపతి రెడ్డి, బీర్పూర్ మండల ఇన్చార్జి పడాల తిరుపతి, ఓ బి సి. మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు రెంటం జగదీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజు, మండల బీజేవైఎం అధ్యక్షులు దీటి వెంకటేష్ మరియు వివిధ మోర్చా అధ్యక్షులు మరియు జిల్లా మండల పదాధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసవేశ్వర విగ్రహాన్ని సందర్శించిన బిజెపి ఎమ్మెల్సీ బి.జి పాటిల్



జగిత్యాల ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని స్థానిక బసవకూడలిలో గల శ్రీ బసవేశ్వర స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కర్ణాటక ఎమ్మెల్సీ బి.జి. పాటిల్ బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. అనంతరం వారిని వీరశైవ లింగాయత్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, బీజేపీ నాయకులు పన్నల తిరుపతి రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీర్పూర్ మండల ఇంచార్జ్ పడాల తిరుపతి, పులి శ్రీధర్, గుర్రం రాము, వీరశైవ కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయ ముట్టడికి బిజెపీ కార్యకర్తల యత్నం



హుస్నాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

బిసి బంధు, దళితబంధు, గిరిజన బంధు,డబుల్ బెడ్ రూం, గృహాలక్ష్మి పథకం,కొత్త రేషన్ కార్డులు, రైతులకు పంట నష్టపరిహారం, నిరుద్యోగ భృతి, వితంతు, వృధ్యాప్య, వికలాంగులు, 57 సంవత్సరాలు దాటినా వారికి ఆసరా పింఛన్ పథకం మంజూరు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ బి జె పి పిలుపుమేరకు హుస్నాబాద్ ఎం ఎల్ ఎ క్యాంపు కార్యాలయం ముట్టడికి బిజెపీ కార్యకర్తలు విఫల ప్రయత్నం చేశారు. పోలీసులు అడ్డుకుని వారిని అధులోకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్న పనేని సురేందర్ రెడ్డ, మాజీ హౌస్ ఫేడ్ చైర్మన్, శ్రీ బొమ్మ శ్రీరాం చక్రవర్తి , మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన వారికి డబుల్ బెడ్ రూం ఇస్తానని, దళితులకు దళిత బంధు, గిరిజనులకు గిరిజన బంధు, బీసీలకు బీసీ బంధు, హామీలను ఇచ్చి ప్రభుత్వం మోసం చేస్తుందని . వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుమారస్వామి, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, అక్కన్నపేట్ మండల ఉపాధ్యక్షులు మడక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

**ఏర్పాట్లపై కమిటీలు:**

వల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా చేయనున్న ఏర్పాట్లకు సంబంధించిన వివిధ కమిటీల ద్వారా అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**ఆ నాలుగు రోజులపాటు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు:**

సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 4వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల కోసం ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా నడిపించాలని పాలకుర్తి చుట్టుఉన్న తొర్రూరు హనుమకొండ వరంగల్ జనగామ డిపోల నుండి బస్సులు ప్రత్యేకంగా వేయాలన్నారు , బస్సులు నడిచే సమయాలను ముందే ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి ఆర్టీసీ పోలీసు ఇతర అధికారులు గుట్ట సమీపంలో కింది భాగంలో పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ముందుగానే తగు స్థలాన్ని పరిశీలించి అందుకు తగిన విధంగా ఏర్పాటు చేసి వాహన సంబంధమైన సమస్యలేవీ రాకుండా రద్దీకి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దేవాదాయశాఖ అధికారులు దేవాలయ ప్రాంగణంలో ఓ బ్యాగు, గాజులు, పులిహోర, లడ్డు, తీర్థ, ప్రసాదాల పంపిణీ కి ఏర్పాట్లు చేయాలన్నారు,

**ఆ నాలుగు రోజులు సంస్కృతిక కార్యక్రమాలు:**

దేవాలయ ప్రాంగణంలో జరిగే నాలుగు రోజుల ఉత్సవాలలో ప్రతిరోజు సాయంత్రం ఒక రెండు, మూడు గంటల పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సంప్రదాయ నృత్య కళాకారులు, పేరని కళాకారులు, శివతాండవం, భారత నాట్యం, షెడ్యూల్ ప్రకారం నిర్వహించుటకు అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ట నిర్వహించబోయే తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈనెల 26వ తేదీ న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించినట్లు జిల్లాలో 2, లక్షల 60, వేల మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు రామ్మూర్తి, మురళీకృష్ణ, డిఆర్ డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, డిపిఓ రంగాచారి, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్, ఎన్పీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## 'ది లీడ్ ఎస్ఆర్కే' విద్యార్థులతో యూపి మొహాలీ ఎమ్మెల్యే శాంశాంక్ త్రివేది



భీమదేవరపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు)

ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఉత్తరప్రదేశ్ మొహాలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది మంగళవారం ములుకనూర్ ది లీడ్ ఎస్ఆర్కే స్కూల్ పిల్లలతో సరదాగా కొంత సమయం గడిపారు. పిల్లలను హిందీ పుస్తకం నుండి ప్రశ్నలు వేసి ముచ్చటించారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉప్పల ప్రవీణ్ లతో భేటీ అయ్యారు. పలు సామాజిక అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను ప్రతినిధులు వివరించారు. భేటీ అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడి నేతృత్వంలో భారత్ అభివృద్ధి చెందిన తీరు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, శ్రీరామోజు శ్రీనివాస్, అంబేరు కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకుంటున్న సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి



డోన్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నివసిస్తున్న డాక్టర్ పి.సుల్లన్న కుమారుడు పి.మహమ్మద్ రఫి గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, మన భారత దేశ స్వతంత్ర్య సమరయోధుల మరియు శాస్త్రవేత్తల, సంఘసంస్కర్తల జయంతులు, వర్ధంతుల గురించి నియోజకవర్గం లోని స్కూల్స్ విద్యార్థులకు, ప్రజలకు తెలియజేస్తూ వారిలో స్ఫూర్తిని కలిగిస్తున్నందులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు మైనారిటీ శాఖ మంత్రి అంజద్ బాషా మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్ మరియు డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ పుల్లయ్య జిల్లా అదనపు ఎస్పీ వెంకటరాముడు ల చేతుల మీదుగా కమాండేషన్ సర్టిఫికెట్ (ప్రశంసా పత్రం) అందుకున్నారు. విద్యార్థుల్లో వారి స్ఫూర్తిని నింపుతూ ప్రజలను విద్యార్థులను చైతన్య పరుస్తూ విద్యార్థులకు అరోగ్యం పై అవగాహన కల్పిస్తూ సమాజంలో తమ వంతు సామాజిక భాధ్యతగా చేస్తున్న సేవలకు మరియు ముఖ్యంగా నేను 2020 లో మార్చి చివరి వారం నుండి కరోనా వైరస్ (కోవిడ్ 19) పై అవగాహణ కల్పిస్తూ ముందు జాగ్రత్త కరపత్రాలను డోన్ మున్సిపల్ కమీషనర్ కె యల్ యన్ రెడ్డి సార్ జిల్లా డి యం హెచ్ ఒ ,డోన్ ఆరోగ్య విస్తరణ అధికారి విడుదల చేసిన కరోనా వైరస్ ముందు జాగ్రత్తల (కోవిడ్ 19) కరపత్రాలను లాక్ డౌన్ ఎత్తివేసె వరకు పంపిణీ చేస్తూ, కరోనా పై అవగాహణ కల్పించినందుకు గాను రఫీ సేవలకు ప్రభుత్వం గుర్తించి ఈ ప్రశంసా పత్రం ఇచ్చారు. సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ అవార్డు పొందటం చాలా సంతోషంగా ఉందని, అలాగే ప్రశంసా పత్రం పొందడం మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలకు సేవ చేయడం తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తామని తెలిపారు.

## దళిత బంధు పథకంతో అభివృద్ధి చెంది, మరో వ్యాపారంతో ముందడుగు :రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్



జమ్మికుంట ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

రెండు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన దళిత బంధు పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించగా అట్టి పథకాన్ని ఉపయోగించుకొని 10 లక్షలతో కారును తీసుకొని కిరాయిలకు కొడుతూ వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని మిగిలిన డబ్బులను పొదుపు చేసుకొని లక్షల రూపాయలతో హుజురాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో ప్రభు గిఫ్ట్ ఆర్టికల్స్, ఆర్ట్స్ మరియు రేడియం షాపును బుధవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ దళితులను అంటరాని వారని వెలివేసిన సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా తరతరాలుగా అణచివేసిన దళిత బిడ్డలను తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి ఎలాంటి శరత్తులు లేకుండా నేరుగా 10 లక్షల రూపాయలు ఇస్తూ వ్యాపారంగా ఎదగాలనే లక్ష్యంతో ఇచ్చినటువంటి దళిత బాంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభు గిఫ్ట్ సెంటర్ ప్రొప్రేటర్ గడ్డం శివకృష్ణ దంపతులను అభినందించి ఆశీర్వదించారు, భవిష్యత్తులో మరింతగా ఆర్థికంగా అభివృద్ధి చెంది నిరుపేదలకు ఆదుకోవాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత జాతి బిడ్డలు కేసీఆర్ కి , బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి రానున్న సార్వత్రిక ఎన్నికలలో కేసీఆర్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రుణం తీసుకోవాలని దళితులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) రవీందర్ రావు, బత్తుల సమ్మయ్య, విడుపు రాజు, మైకేల్, రాజేందర్, బిఆర్ఎస్ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, చింత శ్రీను, మోరే మధు, లక్ష్మణమూర్తి, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## తరచుగా ఆపరేషన్ చబుత్రా స్పెషల్ డ్రైవ్ లు అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ, అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా 'ఆపరేషన్ చబుత్రా' జిల్లా వ్యాప్తంగా పట్టుబడ్డ 108 మంది యువకులు 56 టు వీలర్స్, రెండు కార్లు సీజ్



జగిత్యాల ఆగస్ట్ 23(ప్రజామంటలు)

జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ, రోడ్లపై మద్యం సేవించే,అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా 'ఆపరేషన్ చబుత్రా' పేరుతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చెస్తున్నారు. యవకులు అర్ధరాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లు, ఫుట్‌పాత్‌లపై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందికి గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో రాష్ డ్రైవింగ్, హారన్లు కొడుతూ, ప్రధాన కూడళ్లలో వాహనాలను నిలిపి గుంపులుగా, అనుమానస్పదంగా తిరుగుతున్న 108 మంది యువకులను అదుపులోకి తీసుకోని 56 బైక్స్, 3 కార్లను లను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... అసాంఘిక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని, ముఖ్యంగా యువకులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. అంతేకాకుండా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశం ఉన్నదని, తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉ oడాలన్నారు. ఇక నుండి జిల్లాలో తరచుగా ఆపరేషన్ చబుత్రా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని, అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై అనవసరంగా గుంపులుగా సంచరిస్తూ సామాన్య ప్రజానీకానికి మరియు మహిళల ను ఇబ్బందుల కు, అభద్రత భావానికి గురి చేస్తే, వారిపై టౌన్ న్యూసెన్స్ అక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. యువత చట్టవ్యతిరేకమైన పనుల్లో పాల్గొంటే, వారి మంచి భవిష్యత్ ను కోల్పోతారని సూచించారు.

## జనగామ జిల్లా ఆసుపత్రి, ఎం.సి.హెచ్. లో సూపరింటెండెంట్స్ గా నియామకం

జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

జనగామ డిస్ట్రిక్ట్ హాస్పిటల్, సూపరింటెండెంట్, ఎంసిహెచ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గా ఇద్దరిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సరిగ్గా నేటికి రెండు సంవత్సరాలు జనగామ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గా ఎంసిహెచ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గా డిసిహెచ్ ఎస్ జిల్లాకు డాక్టర్ పి.సుగుణాకర్ రాజును నియమితులయ్యారు. జిల్లా ఆసుపత్రిని డిస్ట్రిక్ట్ జనరల్ ఆసుపత్రిగా ఉన్నతీకరించి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రొఫెసర్లు సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు వచ్చిన తర్వాత త్వరలో మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంబీబీఎస్ రావటం జరుగుతున్నందున డిఎమ్ఈ హాస్పిటల్ మార్పు చెంది వారి పరిపాలనలో రెండు ఆసుపత్రులకు ఇద్దరు సూపరింటెండెంట్ లను నియమించారు. డిసిహెచ్ ఎస్ గా నాలుగు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఈ మధ్యనే స్టేషన్ ఘన్‌పూర్ వంద పడకల ఏరియా ఆసుపత్రి మంజూరు కావడంతో స్టేషన్ ఘన్‌పూర్ లో ప్రస్తుతం వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న వైద్యులు ఇప్పటికే 15 మంది వైద్యులను వివిధ సామాజిక ఆసుపత్రులలో నియమించారు. డిఎంఈ సిబ్బంది వచ్చిన తర్వాత పూర్తిస్థాయి సిబ్బందిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. తమ పర్యవేక్షణలో జిల్లా ఆసుపత్రికి రాష్ట్రంలోనే



అత్యుత్తమ హాస్పిటల్ గా ఎన్క్వాస్ సర్టిఫికేషన్, కాయకల్ప అవార్డు లక్ష్య సర్టిఫికేషన్ ముస్కాన్ అవార్డు బిఎఫ్ హెచ్ఐ అవార్డ్ పొందడం జరిగిందని డాక్టర్ సుగుణాకర్ రాజు తెలిపారు. ఈ రెండు సంవత్సరాలలో 9316 డెలివరీలు, 3800 నార్మల్ డెలివరీ చేసి మాతా శిశు ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోనే మూడవ స్థానంలో నిలపామని తెలిపారు. సహకరించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, కలెక్టర్ శివలింగయ్యకు సిబ్బందికి, డాక్టర్లకు, నర్సింగ్ సిబ్బందికి, సుగుణాకర్ రాజు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం నుండే డిసి హెచ్ఎస్ ఆఫీస్ కొనసాగుతుందని తెలిపారు.

## పద్మశాలీ శంఖారావం సభ విజయవంతం చేయాలి



కోరుట్ల ఆగస్ట్ 23 (ప్రజామంటలు )

అఖిల భారత పద్మశాలీ సంఘం అనుబంధం తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న హైదరాబాద్ లో జరిపే పద్మశాలి శంఖారావం భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కుల జగదీశ్వర్, జగిత్యాల జిల్లా కన్వీనర్ చిలువేరి రామకృష్ణ, పద్మశాలీ కులోన్నతి సంఘం పట్టణ అధ్యక్షుడు జక్కుల ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని పద్మశాలీ సంఘం భవనంలో పద్మశాలీ శంఖారావం ఛలో హైదరాబాద్ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి జక్కుల జగదీశ్వర్ , జిల్లా కన్వీనర్ చిలువేరి రామకృష్ణ లు మాట్లాడుతూ.. పద్మశాలీ సమాజ సంక్షేమం, అభివృద్ధి, రాజ్యాధికార వాటా సాధన లక్ష్యంగా నిర్వహిస్తున్న పద్మశాలీ శంఖారావం సభ కు పద్మశాలీలు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కోరుట్ల నుంచి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాడం అశోక్, సిరిపురం గంగాధర్, అల్లె రాము, మిట్టపల్లి వెంకట రమణ, గాజెంగి లక్ష్మీపతి, నల్ల ప్రశాంత్, కటుకం నారాయణ, ఎడెల్లి శంకర్, కొక్కుల రాజు, కటుకం వినయ్, సాంబార్ మహేష్, వంగరి గణేశ్, అల్లె లక్ష్మీ నారాయణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటనకు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలి

### - ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఈనెల 26న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి :జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



జనగామ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)

జనగామ కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్,సుహాసిని, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 4వ తేదీన, వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పున ప్రతిష్టాపన, వివిధ పర్యటక ప్రాంతాల అభివృద్ధి, శంకుస్థాపన నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జిల్లాకు వస్తున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి 4 తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని సుమారు 30 వేల మంది భక్తులు హాజరుకానున్నట్లు ఉత్సవాలకు 30 వేల మందికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. షామ్యానాలు టెంట్లు, కుర్చీలు, మరుగు దొడ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ వెలుగులతో ఆలయాన్ని తీర్చి తీర్చిదిద్దాలన్నారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్, హేలీ ప్యాడ్ పరిశీలన, వైద్య శిబిరాలు, విషయ సూచికలు ఏర్పాటు చేయాలని, సౌండ్ సిస్టం డెకరేషన్స్, ఫైర్ సిబ్బంది ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయాలని సానిటేషన్ సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలని, వచ్చే భక్తులకు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్. సిహెచ్ శివలింగయ్య, అధికారులను ఆదేశించారు.

## ట్రాఫిక్ రూల్స్ తు.చ తప్పకుండా పాటించాలి

### - ట్రాఫిక్ రూల్స్ పై స్టూడెంట్స్ కు అవేర్నేస్




సనత్ నగర్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు )

ట్రాఫిక్ నిబంధనాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ను తప్పనిసరిగా పాటించాలని గోషామహల్ ట్రాపిక్ ట్రైనింగ్ సంస్థ ఇన్ స్పెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో రహదారి భద్రతాపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని, హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ మాట్లాడవద్దని, అతి వేగం పనికిరాదన్నారు. ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. జీబ్రాక్రాసింగ్ పై నడవడం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు, ట్రాఫిక్ స్టాఫ్ కే. సిద్దు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దిగుమతి సుంకాలు తగ్గితే టాపే

2022-23లో వర్తకపు సరుకుల ఎగు మతులు 45,000 కోట్ల డాలర్లకు చేరడంతో విదేశీ వ్యాపారం పరిస్థితి కొంత మెరుగైనట్లు కనిపించింది. కానీ ఈ రికార్డు స్థాయి వ్యాపారం కోవిడ్ తదనంతరం అకస్మాత్తుగా పెరిగిన డిమాండ్ వల్లనే అని తేలింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో వ్యాపారం మళ్లీ తగ్గి పోయింది. జూన్ నెలలో ఎగుమతులు 22 శాతం తగ్గిపోయినట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మంద గమనానికి, అధిక ద్రవ్యోల్బణం, కఠినమైన ద్రవ్య విధానాలకు ఇది నిదర్శనం.జూన్ నెలలో దేశ ఎగుమతులు 22 శాతం తగ్గిపోయినట్టు తాజా నివేదికలు చెబుతున్నాయి. గూడ్స్ మార్కెట్లో భారత్ వాటా 2 శాతమే. ఐర్లాండ్ లాంటి చిన్న దేశాల కంటే ఇది తక్కువ. చైనా వాటా ఏకంగా 12.5 శాతం. ప్రపంచంలోని ఏ దేశానికైనా ఇది అత్యధికం. దేశంలోని చాలా పరిశ్రమలు స్థానిక అవసరాలు తీరి వస్తువులు అదనంగా ఉన్నప్పుడు మాత్రమే ఎగుమతుల గురించి ఆలోచిస్తున్నాయి. సహజ సిద్ధంగా ఎగుమతులకు మొగ్గు చూపడం లేదు. దేశం ఏదో ఒక భారీ ప్రాంతీయ వ్యాపార గ్రూపులో భాగంగా లేకపోవడం ఎగుమతులు పెరగకపోవడానికి మరో కారణం. అయితే ఐటీ, వ్యాపార సేవల విషయంలో మాత్రం చాలా మెరుగ్గా ఉన్నాం. ఇది సానుకూలాంశం. విదేశాలతో వ్యాపారం చేయడం భారత్‌కు చాలా పాతవిద్య. ఆర్థిక వ్యవస్థ గణనీయంగా, వేగంగా క్షీణించిన వలస పాలకుల ఏలుబడిలోనూ చైనా సహా ఇతర ఇరుగు పొరుగు దేశాలతో విదేశీ వ్యాపారాన్ని కొనసాగించిన ఘనత మనది. అయితే శతాబ్దాల విదేశీ వ్యాపార అనుభవమున్నప్పటికీ పలు దశాబ్దాలుగా విదేశీ వ్యాపారం దేశ ఆర్థిక వ్యవస్థలో అతి బలహీనమైన లంకెలా మిగిలిపోయింది.అయితే ఇక్కడ ఓ సానుకూల అంశం లేకపోలేదు. సేవల ఎగు మతులు ఇప్పటికీ పెరుగుతున్నాయి. ఈ విషయంలో భారత వాణిజ్యం ప్రతికూల పరిస్థితులను కాదని ముందుకు సాగుతున్నది. సమీప భవిష్యత్తులోనే కాకుండా దీర్ఘకాలంలోనూ ఇదే ధోరణి కొనసాగవచ్చు. సేవల రంగంలో భారత్ భాగస్వామ్యం రికార్డు స్థాయిలో 4.9 శాతానికి చేరుకున్నట్లు మోర్గన్ స్టాన్లీ ఇటీవల విడుదల చేసిన ఓ నివేదిక తెలియజేయడం చెప్పుకోవాల్సిన అంశం. ఇది ప్రధానంగా ఐటీ సేవల (46 శాతం) వల్లనే. దీంతోపాటు వ్యాపార సేవలు కూడా 24 శాతంతో తమదైన ముద్ర వేశాయి. సేవల విషయంలో పరిస్థితి ఇలా ఉంటే, వస్తువుల విషయంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నం. వస్తువుల ఎగుమతులు అమెరికా, యూరప్ వంటి మార్కెట్ల డిమాండ్లపై అధికంగా ఆధారపడి ఉన్నాయి. గూడ్స్ మార్కెట్లో భారత్ వాటా కేవలం రెండు శాతం మాత్రమే. ఐర్లాండ్ లాంటి చిన్న దేశాల కంటే ఇది తక్కువ. మన పొరుగునే ఉన్న చైనా వాటా ఏకంగా 12.5 శాతం. ఒక దేశానికి సంబంధించి ప్రపంచంలోనే ఇది ఎక్కువ.దేశంలో చెప్పుకోదగ్గ స్థాయిలో పరిశ్రమలు ఉన్నాయి. అంటే అంతర్జాతీయ వాణిజ్యంలో మన పాత్ర పెంచుకునేందుకు అవకాశం ఉంది. అయితే ఎగుమతుల విషయంలో వెనుకబడి ఉండేందుకు కారణాలేమిటి? మొదటిది... దేశీ మార్కెట్ ఒకటి లేకపోవడం. దేశీ మార్కెట్ ఒకటి ఉండి ఉంటే స్థానిక చిన్న, మధ్యతరహా పారిశ్రామిక వేత్తలు ఇక్కడే వ్యాపారం చేసుకునేందుకు వీలు ఏర్పడుతుంది. వ్యయ ప్రయాసలకు ఓర్చి విదేశీ మార్కెట్లను వెతుక్కునే శ్రమ తగ్గుతుంది. దేశంలో కొన్ని పరిశ్రమలు కేవలం ఎగుమతులపైనే దృష్టి పెట్టి పనిచేస్తున్నాయి. వీటిల్లో కొన్ని సంప్రదాయ రంగాలకు చెందినవీ ఉన్నాయి. రెడీమేడ్ గార్మెంట్స్, హస్తకళలు, జ్యువెలరీ, రంగురాళ్లు వంటివి. వీటితోపాటు ఫార్మా, ఇంజినీరింగ్ వస్తువులు, రిఫైన్డ్ నూనె ఉత్పత్తులు కూడా పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్న విషయం తెలిసిందే.అయినప్పటికీ చాలా పరిశ్రమలు స్థానికంగా మార్కెట్ అవస రాలు తీరి వస్తువులు అదనంగా ఉన్నప్పుడు మాత్రమే ఎగుమతుల గురించి ఆలోచిస్తున్నాయి. ఇంకోలా చెప్పాలంటే స్థానిక పరిశ్రమలు సహజ సిద్ధంగా ఎగుమతులకు మొగ్గు చూపడం లేదన్నమాట. ఎగుమతులు పెరగకపోవడానికి రెండో లోపం... దేశం ఏదో ఒక భారీ ప్రాంతీయ వ్యాపార గ్రూపులో భాగంగా లేకపోవడం. ప్రపంచ వాణిజ్య సంస్థపై మనం చాలాకాలం ఆశలు పెట్టుకున్నాం. ఎదుగు తున్న మార్కెట్లకు కొన్ని లాభాలు అందిస్తుందని ఆశపడ్డాం. ఈ క్రమంలో ప్రాంతీయ లేదా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు చేసుకునే సమయం కాస్తా మాయమైపోయింది. పదకొండు మంది సభ్యులున్న 'కాంప్రహెన్సివ్ అండ్ ప్రోగ్రెసివ్ అగ్రిమెంట్ ఫర్ ట్రాన్స్ పసిఫిక్ పార్ట్‌నర్షిప్' (సీపీటీపీపీ). ఈ వ్యాపార వర్గంలో చేరి ఉంటే దేశ విదేశీ వ్యాపారం, ఎగుమతులు పెరిగేందుకు తగిన సహకారం లభించి ఉండేది. ఇప్పటికీ సమయం మించిపోలేదు. ఆస్ట్రేలియా, జపాన్, మలేసియాలు భాగస్వాములుగా ఉండి... అతి జాగ్రత్తగా చైనా లేకుండా చేసుకున్న వ్యాపార వర్గంలో చేరేందుకు భారత్ ప్రయత్నించాలి.ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల విషయానికి వస్తే... యూరోపి యన్ యూనియన్‌తో చేసుకున్న ఒప్పందం పదేళ్లుగా అమల్లో లేకుండా పోయింది. భారత్‌కున్న అతి పెద్ద వాణిజ్య భాగస్వాముల్లో ఒకటైన ఈ ప్రాంతంతోనూ వాణిజ్య ఒప్పందం విషయమై ఇటీవలే చర్చలు మొదలయ్యాయి. అదృష్టవశాత్తూ దేశంలోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో భాగం కావడం దేశ హితం కోసమే అన్న భావన ప్రబలుతోంది. ఇటీవలే కుదరడం గమనార్హం. గల్ఫ్ కో?ఆపరేషన్ కౌన్సిల్, యునైటెడ్ కింగ్‌డమ్‌లతోనూ ఇదే తరహా ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ప్రయత్నాలు వేగవంతమయ్యాయి. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకోవడం ఏడేళ్లుగా స్తబ్ధుగా ఉంది. ఒప్పందం చేసు కోవడంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించుకునేందుకు చర్చలు ఒక్కటే మార్గమని ఇటీవలే గుర్తించి ఆ దిశగా ముందుకు కదులుతూండటం హర్షించదగ్గ విషయం. పర్యావరణం, లేబర్, డిజిటల్ వాణిజ్యం వంటి వాణిజ్యేతర అంశాలను కూడా ఇప్పుడు చర్చి స్తున్నారు. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో ఒప్పందం కుదిరితే చాలా లాభాలుంటాయి. స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్ వంటి హైటెక్ దేశాల్లో మన దేశానికి చెందిన నిపుణులు పనిచేయడం సులువు అవుతుంది. ఎగుమతులు మరింత జోరు అందుకునేందుకు ఉన్న ఇంకో అవరోధం ఇటీవలి కాలంలో పెరిగిపోయిన రక్షణాత్మక ధోరణులు. దిగుమతులకు సంబంధించి ఉన్న అడ్డంకులను తొలగించాల్సిన సమయం ఆసన్నమైంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## తెలివైన బుజ్జి కుందేలు....

దానాపురం అడవిలో ఒక కుందేలు ఉండేది. దానికి ఒక బుజ్జి కుందేలు పిల్ల ఉంది. అవి ప్రతిరోజు అడవిలో మేతకు వెళ్ళేవి. అలా వెళ్తున్నప్పుడు ఒకరోజు బుజ్జి కుందేలు అడవిలో తప్పిపోయింది. తన బుజ్జి కొరకు కుందేలు అడవంతా గాలించింది. కానీ ఎక్కడ బుజ్జి కుందేలు జాడలేదు. బుజ్జి కుందేలు కూడా తల్లి కొరకు వెతకని పొద లేదు, తిరగని చోటు లేదు.

అడవిలో తిరిగి తిరిగి అలసిపోయిన బుజ్జి కుందేలు ఒక చెట్టు కింద కునుకు తీసింది. ఇంతలో అటువైపు ఒక ఏనుగు వచ్చింది. తెల్లగా తల తల మెరుస్తున్న బుజ్జి కుందేలును చూసి ఏనుగు మురిసిపోయింది. తొండెముతో బుజ్జి కుందేలును అటు ఇటు కదిలించింది. బుజ్జి నిద్రలేచి చూసేటప్పటికి ఎదురుగా పెద్ద ఏనుగు కనబడింది. ఆ పెద్ద ఏనుగును చూసిన బుజ్జి కుందేలు భయంతో గజగజ వనికింది. ఆ పిల్ల తనను చూసి భయపడుతున్నట్లు ఏనుగు గమనించి తొండెంతో దాని వీపును నిమిరింది. నీవేమీ భయపడవద్దని నేను నిన్నేమి చంపి తినను అన్నది. అప్పుడు బుజ్జిలో కొంత ధైర్యం వచ్చింది. ఏనుగు పై ఒక నమ్మకం కలిగింది. అడవిలో తాను తప్పిపోయిన విషయాన్ని ఏనుగుకు చెప్పి ఏడవ సాగింది. ఊరుకో ఊరుకో ఎందుకు ఏడుస్తున్నావు? అంటూ ఏనుగు బుజ్జి కుందేలును బుజ్జగించింది. ఈరోజు నుంచి నిన్ను చూసుకునే బాధ్యత నాది అన్నది. మీ అమ్మ అంత జాగ్రత్తగా నిన్ను చూసుకుంటానని ఏనుగు భరోసా కల్పించింది. ఏనుగు మాటలకు బుజ్జి కుందేలు మురిసిపోయింది. అప్పటినుండి బుజ్జి కుందేలు ఏనుగు తోనే ఉంటున్నది.

ప్రతిరోజు ఏనుగు తన తొండంపై కుందేలును కూర్చోబెట్టుకొని అడవంతా తిప్పసాగింది. కావలసినంత ఆహారం తెచ్చి పెట్టేది. చెరువులోని నీళ్లను తొండంతో తీసుకొచ్చి బుజ్జి కుందేలుకు స్నానం కూడా చేయించేది. రాత్రి తన పక్కనే పడుకోబెట్టుకునేది. విసన కర్ర మాదిరిగా తన చెవులను గాలి వచ్చేట్లు ఊపేది . అలా బుజ్జి కుందేలు కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నది. ఇలా కొద్ది రోజులు గడిచేటప్పటికీ బుజ్జి కుందేలు తన ఇల్లును, అమ్మను కూడా మర్చిపోయినట్లు అయింది.

ఎప్పటి మాదిరిగానే ఒకరోజు అడవిలో ఏనుగు, బుజ్జి కుందేలు వెళ్తుండగా వాటికి తల్లి కుందేలు ఎదురయింది. అది బుజ్జి కుందేలును గుర్తుపట్టి ఎంతో సంతోషించింది. తన బుజ్జి కుందేలు తప్పిపోయిన విషయాన్ని ఏనుగుతో చెప్పి తన బుజ్జిని తనకి ఇవ్వమని అడిగింది. దానికి ఏనుగు ససేమిరా అన్నది. ఇది నీ బుజ్జి అనడానికి ఆధారాలు ఏమున్నాయి అని అడిగింది. బుజ్జికి రింగు కుట్టించడానికి ఎడమ చెవికి రంధ్రం చేయించాను. కానీ రింగు కొట్టించే లోపే బుజ్జి తప్పిపోయింది అని చెప్పింది. కావాలంటే బుజ్జి ఎడమ చెవిని చూడు అని కుందేలు ఏనుగుతో అన్నది. ఏనుగు బుజ్జి ఎడమ చెవి చూడగా నిజంగానే రంధ్రం కనబడింది. అది మీ అమ్మేనా అని బుజ్జిని అడిగింది. అమ్మను గుర్తుపట్టిన బుజ్జి కళ్ళ వెంబడి నీళ్లు కారుతున్నాయి. అవును మా అమ్మే అని ఏడుస్తూ చెప్పసాగింది. ఇకనైనా నా బుజ్జిని నాకు ఇవ్వమని ఏనుగును కుందేలు బతిమిలాడింది. కానీ బుజ్జి కుందేలును ఇవ్వడానికి ఏనుగు అంగీకరించలేదు. చాలా రోజుల నుంచి నేను పెంచుతున్నందున బుజ్జి



కుందేలు నాదేనని ఏనుగు వాదించింది. కుందేలు ఏనుగుల వాదులాటలతో బుజ్జి కి ఏం చేయాలో తోచలేదు. కుందేలు కూడా చేసేదేమీ లేక బాధతో ఇంటి ముఖం పట్టింది.

మరుసటి రోజు ఉదయమే రాజుయగు సింహం వద్దకు కుందేలు వెళ్ళింది. జరిగిందంతా రాజుకు విడమరిచి చెప్పింది. తన బుజ్జి కుందేలును తనకి ఎలాగైనా ఇప్పించమని ప్రాధేయపడింది. వెంటనే ఏనుగుని పిలిపించమని మంత్రి అగు నక్కను సింహం ఆదేశించింది. ఏనుగు కూడా రాజసభకు వచ్చింది. బుజ్జి కుందేలు ను దాని తల్లికి అప్పగించమని ఏనుగును సింహం ఆదేశించింది. ఏనుగు ఒప్పుకోలేదు. బుజ్జి కుందేలు ను చాలా రోజుల నుంచి పెంచుతున్నందున అది తనదేనన్నది. సింహానికి సమస్యను ఎలా పరిష్కరించాలో అర్థం కాలేదు. మంత్రి అగు నక్క వైపు చూసింది. నక్క ఆలోచించగా ఒక పరిష్కార మార్గం తట్టింది. బుజ్జి కుందేలు ఎవరి వద్ద ఉంటానంటే వారికి అప్పగించడమే సమంజసం అని సింహంతో అన్నది. సింహం సరేనని తల ఊపింది. బుజ్జి కుందేలు ను నక్క తన దగ్గరకు పిలుచుకొని తొడపై కూర్చోబెట్టుకున్నది.

మెల్లిగా దాని వీపు నిమిరింది. నీవు కన్నతల్లి అయిన కుందేలు వద్ద ఉంటావా? లేక నిన్ను పెంచుతున్న ఏనుగు వద్ద ఉంటావా? అని బుజ్జి ని అడిగింది. బుజ్జి కుందేలుకు పెద్ద సమస్య వచ్చి పడ్డది. ఒకవైపు కన్నతల్లి, మరొకవైపు పెంచి పోషిస్తున్న ఏనుగు. వీరిలో ఎవరిని ఒకరిని ఎంచుకున్న ఇబ్బందే. అందుకే తనకు ఇద్దరూ సమానమేనని, నేను ఇద్దరి వద్ద ఉంటానని బుజ్జి తెలివిగా చెప్పింది.

అదెలా సాధ్యమని నక్క ప్రశ్నించింది. కుందేలు ఏనుగులు పక్కపక్కనే నివాసం ఏర్పరచుకుంటే ఏ ఇబ్బంది ఉండదు. నేను ఇద్దరితోను కలిసి ఉండవచ్చని బుజ్జి తడబడకుండా జవాబిచ్చింది. బుజ్జి కుందేలు తెలివికి సింహం మెచ్చుకుంది. ఇకనుంచి బుజ్జిపై ఏనుగు కుందేలు లకు సమాన బాధ్యత, హక్కులు ఉంటాయని అవి రెండు పక్క పక్కనే నివాసం ఏర్పరుచుకొని బుద్ధిని జాగ్రత్తగా చూసుకోవాలని సింహం తీర్పునిచ్చింది. సింహం తీర్పును ఏనుగు, కుందేలులు శిరసా వహించాయి. పక్కపక్కనే నివాసమేర్పరచుకొని బుజ్జిని జాగ్రత్తగా పెంచసాగాయి.

**పోరెడ్డి అశోక్, ప్రధానోపాధ్యాయులు, ఆదిలాబాద్. 8374916403.**

## మార్పు

కొత్తపేట అనే గ్రామం లో కొండయ్య అనే రైతు ఉండేవాడు.తన పొలంలో అనేక పంటలు పండించి, వాటిని పట్టణంలో అమ్మి జీవనం సాగించేవాడు.

కొండయ్యకు ఇద్దరు కుమారులు,వారిని పట్టణంలో ఉన్నత చదువులు చదివించాడు.వారు మంచి ఉద్యోగంలో స్థిరపడ్డారు. ప్రతి నెల కొండయ్యకు కుమారులు డబ్బు పంపేవారు. ఆ డబ్బుతో కొండయ్య సుఖమైన జీవితానికి అలవాటు పడ్డాడు. వ్యవసాయంచేయడం పూర్తిగా మానుకున్నాడు.

అదే గ్రామంలో కొండయ్యకు, నరసయ్య అనే మంచిమిత్రుడు ఉండేవాడు. తన మిత్రునిలో వచ్చిన మార్పును గమనించాడు నరసయ్య.ఎలాగైన తనలో మార్పు తేవాలని అనుకున్నాడు.

ఒక రోజు నరసయ్య కొండయ్య ఇంటికి వచ్చాడు.మిత్రుని రాక కొండయ్యకు ఎంతో సంతోషాన్ని కలిగించింది.నరసయ్య కొండయ్యతో నీ పొలం మొత్తం బీడుగా పెట్టావని విన్నాను.దీని వల్ల ఎంతో మంది కూలీలకు ఉపాధి లేకుండా పోతుంది.ప్రతి రైతు నీలా కుమారులు పంపిన డబ్బుతో సుఖ జీవనానికి అలవాటుపడి వ్యవసాయం మానుకుంటే, పంటలు పండించే వారు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతారు. తినడానికి తిండి ఉండదు. ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోమని చెప్పాడు.

కొండయ్య పై మిత్రుని మాటలు ఎంతో ప్రభావం చూపించాయి. మరుసటి రోజు కొండయ్య తెల్లవారుజామున లేచి మునుపటిలా పొలం పనికి వెళ్ళాడు. పంటలు పండించాడు.ఉత్తమ రైతుగా ఎదిగాడు.గ్రామ ప్రజల మన్ననలు పొందాడు.నరసయ్య తన మిత్రునిలో వచ్చిన మంచి మార్పుకు ఎంతో సంతోష పడ్డాడు.

**దాసరి చంద్రమోహన్, ఎన్ తిమ్మాపురం,**
**గుంతకల్లు 9441497552**

# సాహితీ వాచస్పతి దాశరథి

## ఆగస్టు 24... దాశరథి రంగాచార్య జయంతి..



తెలుగు జాతి గర్వించదగిన సాహితీవేత్త దాశరథి రంగాచార్య. అయన చేసిన బహుముఖ రచనలు అనన్య సామాన్యాలు. అసాధారణ మేథో సంపత్తికి ప్రతిరూపాలు. రంగాచార్య రచనల్లో తెలంగాణదనం నిండుగా పరుచుకొని ఉంటుంది. ప్రగతి శీల భావం ఉప్పొంగుతుంది. వేద విజ్ఞానం ఆధ్యాత్మికతను తట్టి లేపుతుంది. తెలంగాణ గ్రామీణ జన జీవనం సాక్షాత్కారిస్తుంది. అందుకే తెలంగాణ ప్రజలు, పోరాట యోధులు, తీవ్రవాదులు, పీడిత తాడిత ప్రజలు, నిరంకుశ పాలన బాధితులు, చరిత్రకారులు, చివరకు భాగవతోత్తములు... ఒక్కొక్కరికీ ఒక్కొక్క రీతిలో ఆత్మీయ రచయితగా నిలిచారు.

ఆయన రచయిత, జీవిత చరిత్రకారుడు మాత్రమే కాదు. తెలుగు, సంస్కృతం, ద్రావిడం, హిందీ, ఉర్దూ,

ఇంగ్లీషు భాషలలో గొప్ప పండితుడు, కవి, విమర్శకులు, నాటకకర్త. గొప్ప వక్త. ఏ అంశాన్నైనా అలవోకగా అవలీలగా వీనులకు ఇంపుగా చెప్పగలిగిన వ్యాఖ్యాత. తొలితరం ఉద్యమ రచయిత, తెలంగాణ అజ్ఞాత సాయుధ పోరాట యోధుడు.

దాశరథి రంగాచార్యులు 1928, ఆగస్టు 24 న నాటి మహబూబాబాదు జిల్లా, చిన్నగూడూర్ మండలం, చిన్నగూడూర్ లో విద్వాన్ వెంకటాచర్య- శ్రీమతి వెంకటమ్మ దంపతులకు జన్మించారు. పుట్టింది పండిత కుటుంబమే అయినా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు దాశరథి. ఆయన అగ్రజుడు దాశరథి కృష్ణమాచార్యుల నుండి అభ్యుదయ, విప్లవ భావాలను అలవర్చుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇద్దరూ కలిసి పనిచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడారు. తెలంగాణ ఉద్యమ జీవితాన్ని సాహిత్య రూపంలో ప్రజలకు అందించారు రంగాచార్య. తెలంగాణ చరిత్ర, ఉద్యమాలు, ప్రజల జీవితం, సాహిత్యం, సంస్కృతి.. ఇలా తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలను రచనల్లో స్పృశించిన సాటిలేని మేటి రచయిత ఆయన.

ఆయన రచనల్లో పార్శ్వం...

మూడు కావ్యేతిహాసాలను %--% శ్రీమద్రామాయణము, శ్రీమదాంధ్ర మహాభారతము, శ్రీమద్భాగ వతము, వేదాలు %--% ఋగ్వేదము, కృష్ణ యజుర్వేదము, శుక్ల యజుర్వేదము, సామవేదము, అధర్వణవేదము ఓకే ఒక్కరుగా సంస్కృతం నుంచి వ్యాఖ్యాన సహితంగా ప్రతికృతి చేసిన ఏకైక రచయిత దాశరథి. ఆరవ తరగతి చదువుతున్నప్పుడే తోటి విద్యార్థులను కూడగట్టి నిజాంకు వ్యతిరేకంగా సమ్మె చేశారు. నిజాం రాజ్యం ఆచంద్రార్కం నిలిచి ఉండాలని పాఠశాలల్లో చేసే ప్రార్థన, తాను చేయడానికి రంగాచార్య నిరాకరించి, నిబంధన మేరకు వారి లాగే కుచ్చు రూమీ టోపీ ధరించడానికి తిరస్కరించి బడి నుండి బహిష్కృతులు అయినారు. ఎక్కడా చదువు కాకుండా నిజాం ప్రభుత్వం ఫర్మానా జారీ చేసింది కూడా.

పోలీసు నిర్బంధం, చిత్రహింసల నుంచి తప్పించుకుని అజ్ఞాతంలోకి వెళ్ళి నిజాం వ్యతిరేక పోరాటం క్రియాశీలంగా జరిపారు. తర్వాత నిజాం ప్రభుత్వం వారంటు జారీ చేసినా, రంగాచార్య జాడ కనుక్కోలేక పోయింది. నేరుగా సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. పగలు బడిలో పిల్లలకు పాఠాలు చెబుతూనే, రాత్రుళ్లు రైతు కూలీలకు ఉద్యమ బోధ చేసేవారు.

తొలి నవల 'చిల్లరదేవుళ్లు'ను 1969లో వెలువరించారు. ఈ నవల 1974లో చలన చిత్రంగా వచ్చింది. 'చిల్లరదేవుళ్లు' 1938కి పూర్వపు తెలంగాణ ప్రజల జీవనాన్ని చిత్రిస్తే, తెలంగాణ సాయుధ పోరాటంలోని 1942-48 సంవత్సరాల మధ్య కాలాన్ని 'మోదుగు పూలు' నవల వర్ణిస్తుంది.

చిల్లరదేవుళ్ల', 'మోదుగు పూలు' వంటి నవల్లో తెలంగాణ పలుకుబడులను నుడికారాన్ని పలికించారు. స్వాతంత్ర్యం తరువాత రెండు దశాబ్దాల సుదీర్ఘ కాలాన్ని 'జనపదం' నవలలో చిత్రించారు. బుద్ధుని జీవిత చరిత్రను 'బుద్ధ భానుడు' పేరుతో అపురూపమైన రచనను 2010 సంవత్సరంలో వెలువరించారు. 1994లో హరివంశ సహిత 'మహా భారతం' రచించారు. 1940ల్లో కోల్ కతాలో వచ్చిన కరువు రక్కసి గురించి ప్రఖ్యాత భారతీయ ఆంగ్ల రచయిత భవానీ భట్టాచార్య రాసిన నవల He who rides A tiger'ను 'దేవుని పేరిట' పేరుతో తెలుగులో అనువదించారు. తొలినాళ్ళలో రంగాచార్య పిల్లలకోసం 'వివేకనందుడు', 'మహాత్ముడు', 'కాళిదాసు' అనే మూడు నాటకాలు రచించారు. 1974లో 'శ్రీ వేంకటేశ్వర లీలలు' రచించారు. వేదాలు సామాన్యుడికి సైతం అందించాలనే ఆలోచనతో 70 ఏళ్ళ వయస్సులో బృహత్ కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. విస్తృత సాహిత్యాన్ని సరళమైన తెలుగులోకి తేవడం, ముద్రణ, పంపిణీ, వ్యాప్తి కళ్ళార చూడడం రంగాచార్య చేసిన శ్రమఫలం, చేసుకున్న అదృష్టం. ఒక జీవితకాలంలో ఇంత చేసినవారు, ఎదిగినవారు మరొకరులేరు. తెలంగాణ జీవితాన్ని లోకానికి తెలియ జెప్పాలనే చారిత్రక దృష్టితో, దృఢ సంక్పంతో, తెలంగాణ మీద అభిమానంతో, అందమైన శ్కెలిలో రచనా వ్యాసంగాన్ని ఆయన సాగించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

1951లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. తరువాత 1957లో సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో చేరి, ఉద్యోగం చేస్తూనే బీఏ, ఎల్ఎల్‌బీ చేశారు. 32 సంవత్సరాల పాటు పనిచే చేసి, 1988లో అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగ విరమణ చేశారు. **రంగాచార్య 2015 జూన్ 8వ తేదీన కన్ను మూశారు.**

## సమానమైన యూరో-డాలర్..

# 20 ఏళ్లలో ఇదే తొలిసారి

అంతర్జాతీయ మార్కెట్‌లో యూరోపియన్ దేశాల కరెన్సీ యూరో, అమెరికా డాలర్ సమానమయ్యాయి. 20 సంవత్సరాల తరువాత ఈ రెండు కరెన్సీలు ఒకే విలువగా నిలిచాయి. ప్రధానంగా స్విఫ్ట్ సమస్యలు, దారుణమైన సంక్షోభం కారణంగానే యూరో పతనమైనట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేశాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఆంక్షలు విధించడంతో రష్యా నుంచి యూరోపియన్ దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు తగ్గిపోయాయి. ఫలితంగా యూరో విలువ 12 శాతం తగ్గిపోయింది. రష్యా చాలా దేశాలకు గ్యాస్ సరఫరాలో భారీ కోత విధించింది. ఆయా దేశాల్లో ధరలు భారీగా పెరిగిపోయాయి. రష్యాపై ఆంక్షల్లో భాగంగా యూరోల్లో చెల్లింపులను నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేసింది. దానికి అనుగుణంగా స్విఫ్ట్‌ను నిషేధించారు. ఫలితంగా డాలర్లలో చెల్లింపులు చేయాల్సి వస్తోంది. యూరో పతనం ఇంతటితో ఆగదని ఇది మరింత దిగజారే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలోనూ ద్రవ్యోల్బణం అధికంగా ఉంది.

ప్రజా మంటలు
రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమైల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

# బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్





**కోరుట్ల ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన ముఖ్యమంత్రి కెసిఆర్ కోరుట్ల నియోజకవర్గం అభ్యర్థి విషయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కు అవకాశం వస్తుందని భావించిన అనుకోని పరిణామాల మధ్య కోరుట్ల ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు తనయుడు డా :కల్వకుంట్ల సంజయ్ పేరును ప్రకటించడం తో ఒక్క సారి బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిశాయి. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆశీర్వాద సభకు గండి హనుమాన్ దేవాలయం లో పూజా కార్యక్రమం లు పూర్తి చేసుకొని మెట్టుపల్లి నుండి ర్యాలీగా వేలాది వాహన శ్రేణులు ముందు రాగ కోరుట్లపట్టణంలో ప్రవేశించి సాయి బాబా ఆశీర్వాదం తీసుకొని సమీపంలోని కావేరి గార్డెన్ లో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు మాట్లాడుతూ ఆంధ్ర పాలనలో తెలంగాణ ప్రజలు అనేక కష్టాలు అనుభవించారని కానీ పోట్లాడి తెచ్చుకొన్న తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ని బీఆర్ఎస్ పార్టీ అప్రతిహతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందని దీనికి నిదర్శనంగా దేశం గర్వించదగ్గ కాళేశ్వరం ప్రాజెక్టు ఉదాహరణ అని అన్నారు. రైతులకు రైతు బంద్, దళిత బంద్,ఉచిత విద్యుత్ అలాగే కళ్యాణ లక్ష్మి, శాదిముబారకు ఈ విధంగా ఏ పథకం అయినా విజయవంతంగా సాగుతున్నాయని ప్రజలు ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా ఎన్నుకొని ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ ఎస్ పార్టీ కార్య కర్తలకు ధన్యవాదములు తెలిపారు అలాగే నా తనయుడు కల్వకుంట్ల సంజయ్ ని కూడా ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశన్ని ఇచ్చిన ముఖ్య మంత్రి కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాని తెలంగాణ పిత అంటే కెసిఆర్ అని అదేవిదంగా మా నాన్న నేర్పిన సంస్కారం పెద్దల పట్ల గౌరవం నన్ను ఈ స్థాయిలో ఉంచాయని పేర్కొన్నారు కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తమ ఇంట్లో మనిషి లాగా చూశారని నేను ప్రతి గ్రామంలో, పట్టణాలలో పాదయాత్ర చేస్తున్నప్పుడు వారు చూపిన ప్రేమ, అభిమానాలు మరిచిపోనివని ఎల్లప్పుడూ ప్రజా క్షేత్రంలో ఉంటానని ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.పార్టీ కార్యకర్తలు కూడా నన్ను సోదర భావంతో చూస్తున్నారని వారే మా పార్టీకి బలమని అన్నారు నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, అన్నం లావణ్య, గడ్డ మీద పవన్, చీటీ వెంకట్రావు, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, దారి శెట్టి రాజేష్, సింగిరెడ్డి నర్సారెడ్డి, చిట్టీ రెడ్డి నారాయణ రెడ్డి, బోదుకం సుధాకర్ మరియు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రుని దక్షిణ ధ్రువములో అడుగిడిన చంద్రయాన్ %-- 3 %జగిత్యాలలో సంబరాలు



**జగిత్యాల ఆగస్టు 23 (ప్రజామంటలు)**

చంద్రయాన్ – 3 చంద్రుని దక్షిణ ధ్రువములో అడుగిడిన సందర్భాన్ని పురస్కరించుకొని భారత సురక్ష సమితి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం తహశీల్ చౌరస్తా వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను పట్టుకొని నినాదాలు చేసి స్వీట్ల పంపిణీ చేపట్టారు. ఇస్రోశాస్త్ర వేత్తల బృందానికి ధన్యవాదాలు తెలిపారు. భారత కీర్తి ప్రపంచవ్యాప్తం అయిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాణ సంచా పేల్చి దేశభక్తి నినాదాలు చేశారు. కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి నాయకులు బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు స్థానాలకు గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడి దరఖాస్తు

**హైద్రాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గల్ఫ్ విభాగం అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం బుధవారం (23.08.2023) సాయంత్రం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. గల్ఫ్ కార్మిక కుటుంబాలు ఎక్కువగా ఉన్న జగిత్యాల, కోరుట్ల, వేములవాడ మూడు స్థానాలకు దరఖాస్తు చేశారు. ఈ మూడు స్థానాలలో ఏదైనా ఒక టికెట్ తనకు గల్ఫ్ కోటాలో ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ.... 15 లక్షల మంది గల్ఫ్ కార్మికులు, 15 లక్షల మంది గల్ఫ్ రిటనీలు, గల్ఫ్ కార్మిక కుటుంబ సభ్యులు కలిసి తెలంగాణలో ఒక కోటి మంది ఓటు బ్యాంకు ఉన్నదని అన్నారు. గల్ఫ్ కార్మికుల ప్రతినిధిగా ఎమ్మెల్యేగా గెలిచే సత్తా ఒక గల్ఫ్ బిడ్డగా తనకు ఉన్నదని, ప్రత్యర్థులకు ధీటుగా ఖర్చు చేస్తానని నరేష్ రెడ్డి అన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి : తపస్‌జి



**గొల్లపల్లి ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

సి.పి.ఎస్. విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్షప్రధాన కార్య దర్శులు బోనగిరి దేవయ్య.. బోయినిపెల్లి ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం ఆ సంఘ సభ్యత్వాన్ని గొల్లపల్లి చిలువకోడూర్ మల్లన్న పేట. ఎనుగుమట్ల. ఇశ్రాజపల్లి .బీబీ రాజు పల్లి. తో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో జరిపిన సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో 317 జి.ఓ బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారిని స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, పిఆర్సి కమిటీని వెంటనే నియమించి ఐఆర్ ప్రకటించాలని ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్ల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగారెడ్డి, పూర్ణచందర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి రవి, బోయిని సురేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత విజయం....



విక్రమ్ చేరిక దేశ చైతన్య వీచిక చందమామకు భరతమాతకు కలిపిన సోదర సోదరీ కలయిక శాస్త్రవేత్తలు తమ నైపుణ్యమంతా ధార పోసి చరిత్రలో నిలిచె అద్భుత విజయం సాధించి దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించి అనుభూతికి అందని సంతోషాన్ని భారతావనికి అందించిరి. భావితరానికి బాధ్యతలను పంచుతూ జాబిల్లిపై చేరిన వ్యోమనౌక ధ్రువతారలా నిలిపె జాతి కీర్తి పతాక... రచన: చెరుకు మహేశ్వర శర్మ రాయికల్, జగిత్యాల 9441094011

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు



**మల్లాపూర్ ఆగస్టు 23 (ప్రజామంటలు)**

మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు. మెట్ పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి కోరుట్ల పట్టణనికి చెందిన వ్యక్తులు సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ.... మూడు నెలలు కష్టపడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక పేద ప్రజలకు అన్యాయమే జరిగింది కానీ న్యాయం జరగలేదు అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, ఉచిత విద్య, నిరుద్యోగులకు రూ. 3,000 నిరుద్యోగ భృతి అని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు నెరవేర్చలేదని అన్నారు. హుజురాబాద్ ఎన్నికల పుణ్యమా అని పుట్టిన దళిత బంధు రాష్ట్రంలో ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. 2018 ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని కేసీఆర్ కాపీ కొట్టాడు మళ్లీ వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నే కాపీ కొడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2000 రూపాయల పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చెబితే దానికి 16 రూపాయలు కలిపి 2016 కేసీఆర్ ఇస్తున్నాడని అన్నారు. పేదల గురించి ఆలోచించి పేదలకు సహాయం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఉంటుందని జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో బీసీ బందు. మైనార్టీ బందు. అని రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికి కేసీఆర్ సిద్ధమయ్యాడని జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే హామీల గురించి ప్రతి ఇంటికి తెలియజేయాలని అన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చాలా చేరికలు ఉంటాయని మెట్ పల్లి కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్లు 20 మంది వరకు మాకు టచ్ లో లో ఉన్నారని.కాంగ్రెస్ పార్టీ లో కొత్త పాత లేదని అందరు కలిసి ముందుకె వెళ్లాలని జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, మల్లాపూర్ మండల మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతి రెడ్డి, మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీకాంత్, నయీమ్, కయ్యుమ్ భాయ్, జగిత్యాల జిల్లా మై నార్టీ ఉపాధ్యక్షుడు వసీం, సేవదళ్ అధ్యక్షుడు అందే మారుత మహిపాల్ రెడ్డి, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, బాపు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆఫీజ్. బెజ్జరపు శ్రీనివాస్, కోటగిరి ఆనంద్, కాంబ సురేష్, పన్నాల అంజి రెడ్డి, జెట్టి లక్ష్మణ్, రేజ్వాన్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు గృహలక్ష్మీ పథకం పనులు అధికారులు వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ దివాకర్



**జగిత్యాల ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు, గృహలక్ష్మీ పథకం వేగవంతం చేసే దిశగా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు, గృహ లక్ష్మీ పథకం , లైబ్రరీ రీడింగ్ రూమ్స్ అమలు తీరు తీరుపై సంబంధిత తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, లైబ్రరీ సెక్రటరీలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 173 గ్రామపంచాయతీ భవనాలు మంజూరైనవని వాటి పురోగతిపై చర్చించడం జరిగిందని, ఇప్పటి వరకు 13 భవనాలు పూర్తిస్థాయిలో నిర్మించుకోగా మిగతావి వివిధ దశలలో పురోగతిలో ఉన్న పనుల వేగవంతం చేసే దిశగా అధికారులు ఆదేశించామని అన్నారు. ఎన్నికల దగ్గర పడుతున్న తరుణంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందంటే ప్రభుత్వ పథకాలు నిలిపివేయబడతాయని ఆ లోపు మనం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగిందని చెప్పారు. గ్రామపంచాయతీ వివిధ దశల్లో ఉన్న బిల్డింగ్ పనులను పూర్తి చేసే దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భూమి అందుబాటులో లేదని బిల్డింగ్ నిర్మాణ పనులు పెండింగ్లో పెట్టవద్దని భూ సమస్యలను వెంటనే పరిష్కరించుకొని నిర్మాణ పనులు మొదలుపెట్టి దశల వారీగా ఉన్న పనులను ఫోటోల రూపంలో వాట్సాప్ ద్వారా పంపించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు నెలకొన్న పక్షంలో నా దృష్టికి తీసుకురావాలని మీ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పరీక్షల్లో ఆ సమస్యను నేను పరిష్కారం చేస్తానని వివరించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణ పనులలో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలపాలని మనసుపెట్టి పని చేస్తే ఎటువంటి పనినైనా గడువు తేదీలోగా పూర్తి చేయవచ్చని తెలిపారు. అలాగే జిల్లాకు 31 లైబ్రరీలు (రీడింగ్ రూమ్స్) మంజూరైనవని ఇందులో 6 పూర్తి చేయగా మిగతావి పురోగతిలో ఉన్నవని చెప్పారు. సంబంధిత మండల అభివృద్ధి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత అధికారుల సమన్వయంతో పూర్తిచేయాలని వివరించారు. అంతకు ముందు మండలాల వారీగా బిల్డింగ్ నిర్మాణ పనులపై, గృహ లక్ష్మీ పథకం పై స్వయంగా వారి మాటల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ పంచాయతీరాజ్ ఈ ఈ రహీముద్దీన్, ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యుని స్వగతం

బాంచెన్ కాల్మొక్త భావన స్థిరమై
ఎంగిలి మెతుకుల పదవులు వరమైజౌా

నా జాతి పౌరుషానికి గురు ప్రతీకగా కొలిచిన
బడుగు బహుజనుల మహా జాతిపితగా తలిచిన
సర్దార్ సర్వాయి పాపను స్థాయిని కుంచించి
నా జాతిరత్నాలే రాజకీయ పెత్తందార్ల ప్రాపకానికి తాకట్టు
పెట్టితే..
సియాసతులు పైరవీల మతలబులు బుర్ర బర్ర బర్ర గోక్కన్నా
సమజ్ గానీ నేను గతి తప్పిన లౌకిక వాదాల గణిస్తూ మతి
మాలి మనసు కాలి

నా తల మీద నేనే నా చేత్తో పటపటా కొట్టుకోడం..!
వాళ్ల మీదా వీళ్ల మీదా పెద్ద పుడింగులా చిటపటలాడడం..?



ఒకడంటాడు
పుడితే రాజై పుట్టాలి
లేకుంటే గౌడై పుట్టాలట
దీనమ్మ..!
పుట్టుకతో రాజయ్యే రోజులు కావు
వారసత్వపు పట్టాభిషేకాలు లేవు
కనుకజి
రాజై పుట్టక పోయినా గౌడై పుట్టినం!
రాచరికం లేకున్నా రాజకీయంలో వున్నాం
అయితే ఏంటంట!
ఉన్నది ఉన్నట్టంటే యాన్నో మంట!!

ఎవడేమన్నా అనుకోని..!
ఏమైనా ఏదైనా ఎవడికైనా
అంటగట్టనిజౌా%అంట కాగనీ!!

ఎంత సేపు ఎండ్రకాయల గంపలో
ఎక్కుతు రక్కుతు పడుతూ పీతలై
పైసల బలుపు ప్రాతిపదికన మాత్రమే నేతలై
పాలకులెవరైనా వారి పంచన చేరే చెంచాలైజౌా

%ఈ మధ్య బహుజనులమనే టాగ్ వేసుకున్న వెనుకబడిన
కులపు వాడుజౌా%సారి.. సారి..

సదరు కులాల వాళ్లనంటే వాళ్లతో నాకెందుకొచ్చిన గోలా..
నేను పుట్టిన నా సొంత గౌడ కుల సంజాతుడినంటే పోలా..
ఎట్లానో అట్ల.. సుడి వుండో తడి వుండో
గౌడెవడన్నా అరో కొరో అంతో ఇంతో
గ్రహాల ప్రాపకంతో నాయకుడైనాడంటే
గౌండ్లోల్లకు బహుదూరంగా తాటి చెట్టు తలదన్నే
ఎత్తులో మత్తులో ఉంటాడాయె ..

గమండ్ జోష్ ఎక్కి తనకుతాను దొరల రీతి రివాజొచ్చి
గౌడ్ సాబ్ గారు తానో తోపు అంటాడాయె..
అనుకుంటాడాయె..

అప్పుడు మా గౌడ జాతి రత్నాలు కొందరు మాత్రం
వంధిమాగధ
రాజ్యంలో మధ్య ప్రదేశ్ రాజధానిలో ఉంటే ఉండొచ్చు గాని..
సకల జనులు బహుజనులు బడుగు బలహీన కులజనులు
గౌడ జనులైన నా స్వజనులతో నాలాంటి జీవులు
అక్కసుతోనో
ఉక్రోశంతోనో అలుగుతూ గులుగుతూ మూలుగుతూ

అందలం ఎక్కాడండీ
అందకుండా పోయాడండి
అని పాడుతూ జౌా%తిడుతూ

పిసక్కోడమేజౌా% నసుక్కోడమే!

నాకనిపిస్తదిజి
గౌడు రాజైనా రాచ పోకడలు రావు
స్వ పర ఆత్మ వంచన గుణాలు పోవు

ఇక కొందరు ఎందుకో ఈ సీజన్ లో
మోకా చూసి కావచ్చు మొత్తుకుంటున్నరుజౌా

సమస్త గౌడ కులాల ఐక్యతా నినాద రాద్ధాంతం
సకల సబ్బండ వర్ణాల వారితో సహజోత విధానం
బహుజన రాజ్యాధికార సాధనా సిద్ధాంతం

ఇదొక పక్కా హంబక్ తొక్కల దామాషా కిరికిరి
ఇదొక బ్లాక్ మెయిల్ తమాషా లెక్కల గులాంగిరి

అఫ్ కోర్స్జౌా% అది సీజన్ లో ఎలుగెత్తి పాడే హర్రాజ్!
అది ఏ సీజనో అందరికీ ఎరుకైతనే ఉంటది జీ హుజూర్!
ఇన్ ద్యు కోర్స్ .. ఈ సీజన్ బాపతు పుటక
ఆరుద్ర పురుగుల్లా అందంగా ఉన్నాజౌా
%ఉసూళ్లు లా పుడుతూ ఆనక చస్తనే ఉంటాయి ..
అదెంతో ఇదంతే!!

ఎంతో చెప్పాలని ఉంది
అంతా విప్పాలని ఉంది
కానీజి
నా వాళ్లు కొందరు గొప్పగా చెప్పుకునే ..
నా కులపోల్లని తక్కువ చేసి నేను పొందేదేముంది!

కడుపు చించుకుంటేజౌా% ఏం లాభం!

కతలెన్ని చెప్పినా వె.త.ల వెత
గౌడుల గీత బహుజనుల రాత
అది ఎన్నడూ మారని శిలాక్షర వైనం
అది నినాదాలకే పరిమితమైన ప్రహసనం

అంతే
అదంతే

సో.. నాకు నిశబ్దం సాక్ష్యం
నాకు మౌనం సౌఖ్యం
అవును... అదియే నా తక్షణ కర్తవ్యం

- సంజీవ్ గౌడ్, జగిత్యాల 9 676635444

## చంద్రయాన్ 3 విజయంపై స్పందించిన శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ

**హైదరాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

చంద్రయాన్ 3 విజయం కోసం నిరంతరం శ్రమించిన వారి పాదాలకు వందనాలు. ప్రపంచం మొత్తం భారత్ దేశం వైపు చూడటం



గర్వించే విషయం. భారత్ దేశ సత్తా ప్రపంచ దేశాలకు మరొక సారి చాటి చెప్పిన ఇస్రో. భారత్ దేశం ఏదైనా సాధించగలదు. అబ్దుల్ కలాం ఆత్మ సంతృప్తి చెంది ఉంటుంది. బలమైన ప్రభుత్వం దేశంలో ఉంటే ఇలాంటి విజయాలు మరెన్నో వస్తాయి. చంద్రయాన్ 2 విఫలమైన ఇస్రో ని నమ్మి చంద్రయాన్ 3 కి మొదలు పెట్టిన భారత ప్రభుత్వం. చిన్నప్పుడు జాబిల్లి ని చూస్తూ గోరు ముద్దలు తిన్నాము. చందమామ రావే జాబిల్లిరావే పాట. చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి. ఇస్రో దేశానికీ అతి పెద్ద విజయం అందించింది. ప్రపంచ దేశాలకు భారత్ భయం పట్టుకుంది. భారత్ రెండు దేశాల మద్యన జరుగుతున్న భయంకర యుద్దం ఆపుతుంది మరియు ఆకాశంలో చరిత్ర సృష్టిస్తుంది. భారత్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోయే విజయం ప్రపంచానికీ అందించింది. ఇస్రో పరిశోధనలో పని చేస్తున్న వారు నిజమైన హీరోలు. 140 కోట్ల భారతీయుల పండుగ.. రంగు రంగు పువ్వులం... భరత మాత బిడ్డలం.... వందేమాతరం...

## అంతర్జాతీయ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణం బంగారు పతక విజేత 'విరించి స్వప్నిక'



**ధర్మపురి ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

షార్జాలో జరిగిన ఆసియా యూనివర్సిటీ ఛాంపియన్ షిప్ పోటీలలో పవర్ లిఫ్టింగ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించడం గర్వకారణమని బంగారు పతక విజేత విరించి స్వప్నిక అన్నారు. ఆసియా యూనివర్సిటీ కప్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ 2023లో 84ం కేటగిరీలో బంగారు పతకం సాధించి, అంతర్జాతీయ వేదికపై భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడించిన ధర్మపురి ముద్దు బిడ్డ రంగు విరించి స్వప్నిక స్వదేశానికి విచ్చేసి, స్వస్థలమైన ధర్మపురి క్షేత్రానికి బుధవారం సాయంత్రం చేరుకున్న సందర్భంగా రంగు విరించి స్వప్నికకు ధర్మపురి క్షేత్ర వాసులు కనీ వినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికారు. తహసీల్ దార్ కార్యాలయం నుండి ప్రారంభమై వివేకానంద - పటేల్ విగ్రహం - గాంధీ కూడలి- ఇసుక స్తంభం - దేవస్థానం - నంది విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పలు చోట్ల వివిధ పాఠశాలల విద్యార్థులు, యువకులు మహిళలు టాప్ లేని వాహనంలో వచ్చిన స్వాప్నిక, కోచ్ రాజేందర్ లపై పూలు చల్లుతూ స్వాగతించారు. ఈ సందర్భంగా విరించి స్వప్నిక మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తనకు చాలా ఆనందంగా ఉందని, స్వస్థలంలో తనకు అనూహ్య రీతిలో స్వాగతం పలికడం జీవితంలో మరిచి పోలేని అనుభూతిగా మిగిలిపోతుంది అన్నారు. ఆర్థికపర ఇబ్బందులు వెంటాడినా, పవర్ లిఫ్టింగ్లో తన తల్లిదండ్రులు వెంకటరమణ, శ్రీలత, కోచ్ రాజేందర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బుచ్చన్న లు వెన్నంటి ఉండి సంపూర్ణ ప్రోత్సాహం అందించారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. పట్టుదల కృషి ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని అందరి సహకారం ఉంటే మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధిస్తానని స్వప్నిక తెలిపారు.

## కూకట్ పల్లి భూమి 'భూదాన్ యజ్ఞ బోర్డుదే' అది ప్రభుత్వ భూమి కానే కాదుభూదాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పై కూకట్ పల్లి ఎమ్మార్వో ఫోర్జరీ ఆరోపణ కేసును, పోలీసుల క్రిమినల్ కేసును కొట్టి వేసిన హైకోర్టు

**హైదరాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి గ్రామ సర్వేనెంబర్ 353, 354 లేని 24 ఎకరాల 26 గుంటల భూమి తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డుకు చెందిందని, అది ప్రభుత్వ భూమి కానే కాదని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చింది. తెలంగాణ భూధాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పై కూకట్ పల్లి ఎమ్మార్వో ఆర్.గోవర్ధన్ ఫోర్జరీ ఆరోపణలు చేస్తూ ఇచ్చిన పిటిషన్ పై కూకట్ పల్లి పోలీసులు 12-08-2022 నాడు నమోదు చేసిన క్రిమినల్ కేసును హైకోర్టు కొట్టి వేసింది. ఈ మేరకు జస్టిస్ జి. అనుపమ చక్రవర్తి తీర్పునిచ్చారు. కూకట్ పల్లి ఎమ్మార్వో గాని, కూకట్ పల్లి పోలీసులు గాని ఎలాంటి ప్రాథమిక విచారణ జరపకుండా తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి పై నిరాధార అభియోగాలు మోపడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. కూకట్ పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 353, 354 లోని 24 ఎకరాల 26 గుంటల భూమి భూదాన్ యజ్ఞ బోర్డుకు చెందిందేనని, ఈ భూమికి ప్రభుత్వానికి సంబంధం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ భూధాన్ యజ్ఞ బోర్డుకు చెందినదని, కానీ ఈ భూమిని ప్రభుత్వ భూమిగా చిత్రీకరించి కూకట్ పల్లి ఎమ్మార్వో గోవర్ధన్ ఫోర్జరీ ఆరోపణలు చేస్తూ, ప్రాథమిక విచార జరపకుండా భూదాన్ యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి పై కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం, కూకట్ పల్లి పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేయడాన్ని హైకోర్టు తప్పుపడుతూ ఈ కేసును కొట్టివేసింది.

## జనసేనలో యువత చేరికకండువాకప్పి పార్టీలోకి చేర్చుకొన్న జనార్దన్




**జగిత్యాల ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

పవన్ కళ్యాణ్ సారథ్యంలోని జనసేన పార్టీకి జగిత్యాల జిల్లా లో ఆదరణ పెరుగుతోందని వివిధ ప్రాంతాల యువత జనసేనలో చేరారని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ తెలిపారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల పట్టణంతోపాటు రాయికల్ కు చెందిన యువత జనసేనలో చేరారన్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరరన్నారు. యువత కొత్త చేరికలతో జనసేన ను గడప గడపకు చేర్చే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని బెక్కం జనార్దన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ పట్టణ అధ్యక్షులు చింత సుధీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీకర్, జగిత్యాల మండల అధ్యక్షులు బొల్లి రాము, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు చింత సుధీర్, ఉపాధ్యక్షులు ఈశ్వర్, వంశీ, పవన్ కళ్యాణ్, లింగయ్య, ఉమేష్, శేఖర్, రాజు తధితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ విందు

**జగిత్యాల ఆగస్ట్ 23 (ప్రజా మంటలు)**

జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ విందు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ,కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్ కుమార్. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో తిరిగి ఎమ్మెల్యే గా ఈసారి కూడా టికెట్ పొందినందుకు వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారు అని తెల్వగానే గొంతులు చించుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్, బి.జె.పి నాయకులు ముందు ఈ సమాధానాలు చెప్పండి అని అన్నారు. "2019 లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథీ నుంచి, వాయనాడ్ నుంచి ఎందుకు పోటీ చేశారు? 1999 లోక్ సభ ఎన్నికల్లో శ్రీమతి సోనియా గాంధీ అమేథీ నుంచి, బళ్ళారి నుంచి ఎందుకు పోటీ చేశారు? 2014 లోక్ సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి మోడీ గారు బరోడా నుంచి,వారణాసి నుంచి ఎందుకు పోటీ చేశారు? 1991 లోక్ సభ ఎన్నికల్లో మాజీ ప్రధానమంత్రి వాజ్ పేయీ లక్నో నుంచి, విదిష నుంచి ఎందుకు పోటీ చేశారు? 1991 లోక్ సభ ఎన్నికల్లో అద్వానీ న్యూఢిల్లీ నుంచి, గాంధీనగర్ నుంచి ఎందుకు పోటీ చేశారు?" జగిత్యాల జిల్లాలో 5 నియోజకవర్గల్లో విజయం సాధిస్తాం. 9 సంవత్సరాల కాలంలో 70 సంవత్సరాల అభివృద్ధిని చూపించిన ఘనత కేసీఆర్



ది. ప్రజలు విజ్ఞులు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తారు. ప్రజల సహకారంతో మరోసారి అధికారంలోకి వస్తాం. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో ప్రజల్లోకి ప్రతిపక్షాలు వెళ్లే పరిస్థితి లేదు. మహిళ రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితక్క కు యావత్ మహిళ లోకం అండగా ఉంది. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, జెడ్పీటీసీ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసిన జి. రాజేశం గౌడ్

## 60 లక్షల మందిలో ఒక్కరు అర్హులు కనిపించలేదా

### - ముదిరాజ్ లకు బీఆర్ఎస్ టిక్కెట్లు ఇవ్వకపోవడంపై నిరసన



**సనత్ నగర్ ఆగస్ట్ 23 ( ప్రజామంటలు)**

ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన బీఆర్ఎస్ అసెంబ్లీ టిక్కెట్ల జాబితాలో ఒక్క ముదిరాజ్ కు కూడ స్థానం కల్పించకపోవడం పట్ల సర్వాత్ర నిరసన వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ కమ్యూనిటీలో నుంచి ఒక్కరికి కూడ బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వకపోవడం చూస్తే బీఆర్ఎస్ అగ్రనాయకుల వైఖరి ఏమిటో తెలుస్తుందని తెలంగాణ స్టేట్ ముదిరాజ్ అడ్వకేట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రమేశ్ ముదిరాజ్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రకటించిన 115 సీట్లలో ఒక్క ముదిరాజ్ నేత కూడ కేసీఆర్ కు కనిపించలేదా..? అసలు ముదిరాజ్ లు ఎమ్మెల్యే పదవికి అర్హులు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. ఇన్నాళ్ళు ముదిరాజ్ సమస్యల పరిష్కారించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు అసెంబ్లీ టిక్కెట్లను ఇవ్వడంలోనూ వివక్ష చూపెట్టారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ ల తడఖా ఏమిటో బీఆర్ఎస్ కు చూపెడతామని ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఈ సమయంలో రాష్ట్రంలోని ముదిరాజ్ లంతా ఒక త్రాటిపై నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది శ్రీనివాస రాజ్ ముదిరాజ్, ఆలిండియా ముదిరాజ్ ఈసీ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాషాయ జెండాను రెప రెప లాడించడమే ఏకైక లక్ష్యం

### - శశాంక్ త్రివేది ఉత్తరప్రదేశ్ మోహాలి ఎమ్మెల్యే





**భీమదేవరపల్లి ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

మండలంలో మంగళవారం ఉత్తరప్రదేశ్ మోహాలి బీజేపీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులతో మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడం కోసమే ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ పథకాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలందరూ కంకణబద్ధులై, రాబోయే ఎలక్షన్లలో కాషాయ జెండా రెప రెప లాడించాలని సూచించారు. అనంతరం జన సంఘ నాయకులు సూర్య ప్రకాష్, భద్రయ్య, రాజ కొమురయ్య, డా. సుధాకర్ మెమోరియల్ హాస్పిటల్ డా. సుధాకర్, లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ప్రెసిడెంట్ ఉప్పుల ప్రవీణ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ఊసకోయిల ప్రకాష్, గుండెల్లి సదానందం, గోదల సంపత్, శ్రీరామోజు శ్రీనివాస్, ఒద్దుల సంపత్, పెద్ది శివ, పోదేటి బిక్షపతి, ఉ రడి యుగేందర్ రెడ్డి, అంబిర్ కవిత, ఊసకోయిల కిషన్, లింగయ్య గౌడ్, దొంగల వేణు, మీస మహేష్, మేకల రాజు, అయిత సాయి తేజ, బైరి మాధవి, ములుగు సంపత్, ప్రదీప్ రెడ్డి, దిలీప్, భైరవ, అనిల్ రెడ్డి, సమ్మయ్య, కుమార్, సంపత్, సింగం రాజేందర్, అన్ని గ్రామాల శక్తి కేంద్ర ఇన్చార్జులు, భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం



**హుస్నాబాద్ ఆగస్ట్ 23 (ప్రజామంటలు)**

బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో కేజేఆర్ గార్డెన్ జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్ మాట్లాడుతూ.... కార్యకర్తలు పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలనీ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త క్షేత్రస్థాయి నుంచి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాబోయే ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక నెరవేర్చబోయే హామీలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... ఎంపి బండి సంజయ్ మాటలకే పరిమితం అవుతున్నారని, ఒక్క పైసా కూడా అభివృద్ధి చేయటం లేదన్నారు. హుస్నాబాద్ ను సిద్దిపేట జిల్లాలో కలపవద్దని ప్రజలంతా వ్యతిరేకించినా, సిద్ది పేట్ జిల్లాలో కలిపారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. మాజీ ఎంఎల్ఏ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.... ఇప్పటి వరకు మూడు నెలల్లో దాదాపు 75 గ్రామాలు గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళామ్మన్నరు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ప్రతి ఒక్క కార్యకర్త ఆక్టివ్ గా ఉండాలని, సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన సేవలను అధికారంలోకి వచ్చాక నెరవేర్చబోయే హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. తనతో పాదయాత్ర చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకుడికి ప్రవీణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలకు కార్యకర్తలు ఇప్పటినుండే సిద్ధం కావాలని ప్రవీణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రిస్టోఫర్ తిలక్ పొన్నం ప్రభాకర్ ప్రవీణ్ రెడ్డితో పాటుగా పార్లమెంటు పరిశీలకు దొమ్మాట సాంబయ్య, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



అర్హులైన దళితులకే దళిత బంధు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాఘవపేట ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో

## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి



కవాడిగూడ : ఎటువంటి ఆంక్షలు లేకుండా పోడు భూములు సాగు చేసుకునే వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ హక్కుల నియమాలు-2022ను రద్దు చేయాలని ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్లో మహాధర్నా నిర్వహించారు. పౌరహక్కుల సంఘం నాయకులు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఉప ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆంక్షలు లేకుండా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ పోడు భూముల సమస్యలపై అనేక రౌండ్టేబుల్ సమావేశాలు నిర్వహిం చడంతో పాటు గవర్నర్కు అనేకసార్లు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ఇబ్రహీంపట్నం, : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని, నియోజకవర్గంలో రోడ్లను అద్దంల తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు అన్నారు.

మండలంలోని అమ్మక్కపేట్, ఎర్రాపూర్, డబ్బ, వర్షకోండ, ఇబ్రహీంపట్నం, కేశపూర్, కోజన్కొత్తూర్, ఏర్దండి, మూలరాంపూర్, బర్తీపూర్, వేములకుర్తి, యామపూర్, ఫకీర్కొండపూర్, తిమ్మాపూర్ తాండ, తిమ్మాపూర్, గోధుర్ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణనికి, గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి, మహిళా సంఘ భవన నిర్మాణా నికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పలువురు లబ్దిదా రులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవ ర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. పట్టణ రోడ్లతో పాటు పల్లె రోడ్లను అద్దంల తీ ర్చిదిద్దుతున్నామన్నారు. రోడ్లను కాపాడుకునే బా?ధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. రోడ్లపై కేజ్ వీల్స్ నడపకుండా తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ట్రాక్టరుకు పట్టీలు వేసుకొని రో డ్లపై నడుపాలని సూచించారు. గన్రావు, జడ్పీటీసీ కముటం భార తి, సర్పంచ్లు నేమూరి లత-సత్యనారాయణ, సుద్దాల దివ్య-జగన్, గంగాధర్, శ్యామల-తుక్కారాం, సంగం సాగర్, సున్నం నవ్యశ్రీ-స త్యం, సోమ ప్రభాకర్, ఎంపీటీసీలు పోనకంటి చిన్న వెంకట్, రాము లు, వివేకవర్ధిని, టీఆర్ఎస్ మండల అ?ధ్యక్షులు ఎలాలా దశరత్రెడ్డి, రాజు పాల్గొన్నారు.

# ఉక్కిరిబిక్కిరి చేసేలా జగన్ మాస్టర్ ప్లాన్..



**అమరావతి:** ఏపీ సీఎం జగన్ విపక్షానికి ఊపిరి పీల్చుకునే టైమ్ కూడా ఇవ్వకుండా చేస్తారా. పక్కా వ్యూహాలతో ముందుకు సాగుతారా అంటే జవాబు అవును అనే వస్తోంది. దీని కోసం జగన్ సరికొత్త కార్యాచరణను సిద్ధం చేసుకున్నారు. రానున్న రెండు మూడు నెలలు ఏపీలో రాజకీయం మొత్తాన్ని మార్చేలా జగన్ అజెండా ఉంటుంది అంటున్నారు. అంతే కాదు ఇంతకాలం ఒక లెక్కలో సాగిన రాజకీయాన్ని పరుగులెత్తించేలా అధికార పక్షమే తెర తీస్తుంది అంటున్నారు. ఏపీలో ఇపుడు కొత్త జిల్లాల ఇష్యూ నడుస్తోంది. ఎవరు అవునన్నా కాదన్నా జగన్ కొందరు మహానుభావుల పేర్లను కొత్త జిల్లాలను పెట్టేశారు. అలాగే పదమూడు కాస్తా ఇరవై ఆరు చేశారు. ఇక వీటి మీద అభ్యంతరాలు ఎవరికైనా ఉంటే వాటిని పరిశీలిస్తారు అంతా ఒక కొలిక్కి తీసుకొచ్చి ఉగాది నుంచి కొత్త జిల్లాలలో పాలన రెడీ చేయాలని జగన్ డిసైడ్ అవుతున్నారు. అదే టైమ్ లో మూడు రాజధానుల సమస్యను కూడా ముందుకు తేబోతోతున్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలో మూడు రాజధానుల మీద సమగ్రమైన బిల్లుని ప్రభుత్వం ప్రవేశపెడుతుంది అంటున్నారు. ఆ విధంగా దాన్ని ఆమోదించుకుని న్యాయ వివాదాలకు తావు లేని తీరులో అమలు చేయాలని చూస్తోంది ఇక కొత్త జిల్లాల విషయంలోనే విపక్షాలు ఎటూ తేల్చుకోలేకుండా ఉన్నాయి. వాటి పేర్ల మీద పోరాటాలు దీక్షలు చేస్తున్నారు. ఇపుడు మూడు రాజధానుల సమస్య కూడా తెర ముందుకు వస్తే ఏపీలో ఒక్కసారిగా హీట్ పెరిగిపోవడం ఖాయం. అంటే విపక్షాలకు ఏ సమస్య టేకప్ చేయాలి అన్నది
అర్ధం కాని తీరులో ఈ రెండు కీలక నిర్ణయాలు ఒకే టైమ్ లో లైన్ లోని వచ్చేస్తాయి అన్న మాట. వీటి తరువాత అంటే బడ్జెట్ సెషన్స్ ముగియడంతోనే జగన్ రచ్చబండ పేరిట జనంలోకి వెళ్తారని అంటున్నారు. అంటే మరో రెండేళ్లలో వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి అన్ని పార్టీల కంటే ముందే జగన్ జనంలోకి వెళ్తారు అని అంటున్నారు. మరి ఈ వివాదాలు రాజధానులు జిల్లాలు వీటి మీద విపక్షాలు జనాల వద్దకు వెళ్లేలోగానే ముఖ్యమంత్రే వెళ్లి తనకు సానుకూలం చేసుకోవాలని చూస్తున్నారు అంటున్నారు. మొత్తానికి రానున్న మూడు నెలలలో ఏపీ రాజకీయాన్ని హీటెక్కించాలని జగన్ చూస్తున్నారు. అన్నీ కలసి సమ్మర్ వేళకు ఏపీలో వేసవి వేడి ఒక లెవెల్ లో ఉంటుంది అని అంటున్నారు. ఇక చంద్రబాబు కానీ ఇతర విపక్షాలు కానీ దేని మీద ఆందోళన చేయాలన్న అజెండా సెట్ చేసుకోకుండానే ప్రభుత్వం ప్రజల వద్దకు వెళ్తుంది అన్నదే అసలైన పాయింట్. మరి జగన్ వ్యూహాలకు ప్రతి వ్యూహం టీడీపీ రెడీ చేసుకుంటుందా చూడాలి.

# ఎస్ కోట మీద శోభా ఫ్యామిలీ కన్ను..



విజయనగరం: విజయనగరం జిల్లాలోని ఎస్ కోట నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. టీడీపీ పెట్టిన తరువాత ఇప్పటికి తొమ్మిదిసార్లు ఎన్నికలు జరిగితే అందులో ఏడు సార్లు టీడీపీయే గెలిచింది. ఒకసారి కాంగ్రెస్ గెలిస్తే లేటెస్ట్ గా వైసీపీ గెలిచింది. అంత బలంగా టీడీపీకి ఉన్నఈ సీటులో ఇపుడు వైసీపీ పట్టు సాధించింది. బలమైన నాయకులుఅంతా ఫ్యాన్ నీడన ఉన్నారు. 2009 నుంచి పోటీ చేస్తూ ప్రతీ ఎన్నికలో కనీసంగా ముప్పయి వేల దాకా ఓట్లు తెచ్చుకునే ఇందుకూరి రఘురాజు వైసీపీలో చేరి ఎమ్మెల్సీ అయ్యారు. మరో వైపు చూస్తే సామాజికవర్గ సమీకరణలు బొత్స సత్యనారాయణ రాజకీయ వ్యూహాలతో కడుబండి శ్రీనివాసరావు ఎమ్మెల్యే అయ్యారు. నిజానికి ఆయన గజపతినగరానికి చెందిన వారు. అయితే అక్కడ తన తమ్ముడు అప్పలనరసయ్యకు సీటు కోసం శ్రీనివాసరావుని బొత్స ఎస్ కోటకు షిఫ్ట్ చేశారు. ఇక జగన్ వేవ్ కూడా తోడు కావడంతో టీడీపీ కంచుకోటలో శ్రీనివాసరావు విజయం సునాయాసం అయింది. ఇదిలా ఉంటే ఎస్ కోటలో 1999 ఎన్నికల్లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన శోభా హైమావతి ఇపుడు వైసీపీలోకి వచ్చేశారు. ఆమె తెలుగు మహిళా ప్రెసిడెంట్ గా కూడా గతంలో పనిచేశారు. ఆమెకు ఎస్ కోటలోగట్టి పట్టుంది. అయితే టీడీపీలో సామాజిక సమీకరణల కరణంగా ఆమెకు టికెట్ మళ్ళీ దక్కలేదు. దాంతో ఆమె కొన్నాళ్ళ పాటు సైలెంట్ గా ఉండి తాజాగా వైసీపీ తీర్ధం పుచ్చుకున్నారు. ఆమె కంటే ముందే కుమార్తె టీడీపీలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా పనిచేసిన స్వాతీ రాణి వైసీపీలో చేరి జీసీసీ చైర్ పర్సన్ పదవిని సొంతం చేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎస్ కోట నుంచి తల్లీ కూతుళ్ళలో ఎవరో ఒకరు పోటీ చేయడానికి ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు అని అంటున్నారు. ఇక ఎమ్మెల్సీగా ఉన్నా కూడా ఇందులకూరి రఘురాజు కూడా చాన్స్ ఇస్తే ఎమ్మెల్యే కావాలని చూస్తున్నారు. మరి కొత్తగా వైసీపీలోకి వచ్చిన తల్లీ కూతుళ్ళు కనుక టికెట్ కి గురి పెడితే టీడీపీలో వర్గ పోరు ముమ్మరం అవుతుంది అంటున్నారు. మరో వైపు చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యే తానే మళ్ళీ మళ్ళీ ఎమ్మెల్యే కావాలని అనుకుంటున్నారు. అయితే ఆయన్ని నాన్ లోకల్ అని ముద్ర వేసి ఈసారి టికెట్ లేకుండా చేయాలని సొంత పార్టీలోనే రాజకీయం జోరుగా సాగుతోంది అంటున్నారు. మొత్తానికి చూస్తే ఎస్ కోటలో వైసీపీ బలంగా ఉంది అనుకుంటే జంపింగ్ లీడర్స్ రాకతో వర్గ పోరు పెచ్చరిల్లుతుందా అన్న డౌట్లు వస్తున్నాయట. ఏరి కోరి టీడీపీ నేతలను వైసీపీలోకి తెచ్చిన పెద్ద నాయకులే దీనికి బాధ్యత వహించాలని పార్టీలో వినిపిస్తున్న మాట. చూడాలి మరి ఈ పోరు ఇలాగే సాగితే టీడీపీకి కంచుకోట దక్కడం ఖాయమే.

# హెల్త్ కు కార్పొరేషన్....

హైదరాబాద్, : రాష్ట్రంలో హెల్త్‌కార్పొరేషన్‌ఏర్పాటుకు కసరత్తులు వేగంగా జరుగుతున్నాయి. దీని ద్వారా హెల్త్ కేర్ సిస్టమ్‌ను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇప్పటికే సీఎం కేసీఆర్ సూచనల మేరకు ప్రదిపాదనలూ సిద్ధమయ్యాయి. కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అంతేగాక కొత్త ప్రాజెక్టుల కోసం ఆర్థిక సంస్థలు, బ్యాంక్‌ల నుంచి లోన్లు కూడా తీసుకోవాలనుకుంటున్నారు. వైద్యశాఖ ఇచ్చిన నివేదికలు ప్రకారం ప్రభుత్వం అధ్యయనం కూడా చేస్తున్నది. సాధ్యసాధ్యలపై అంచనా వేస్తూ పూర్తి స్థాయిలో పరిశీలనలు చేస్తున్నారు. అతి త్వరలో సీఎం కేసీఆర్ ఈ అంశాన్ని కేబినేట్ ముందు పెట్టనున్నారు. ఆ తర్వాత ఈ విధానానికి అనుమతి ఇచ్చే ఛాన్స్ ఉన్నదని ఆఫీసర్లు చెబుతున్నారు. ఇక నుంచి కార్పొరేషన్ కేంద్రంగానే ఆసుపత్రుల అభివృద్ధి, నిధుల కేటాయింపు, నిర్మాణాల ప్రతిపాదనలు వంటి కార్యకలాపాలను కొనసాగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.ప్రభుత్వం ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకురానున్న కొత్త ప్రాజెక్టులకు నిధులు కొరత ఉన్నట్లు వైద్యాధికారులు ఆఫ్ ది రికార్డులో చెబుతున్నారు. ముఖ్యంగా కొత్త మెడికల్ కాలేజీలు, దవాఖాన్ల నిర్మాణానికి నిధుల కొరత ఏర్పడింది. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఒక్కో మెడికల్ కాలేజీ కి సుమారు రూ. 520 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఈ లెక్కన 8 మెడికల్ కాలేజీలకు 4,160 కోట్ల అవసరం ఉన్నది. దీంతో పాటు వరంగల్ హెల్త్ సిటీకి మరో రూ. 1100 కోట్లు, టిమ్స్ నాలుగు మల్టీ సూపర్ స్పెషాలిటీకి మరో రూ. 4 వేల కోట్లు అవసరం ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ చెబుతున్నది. ఇప్పటికిప్పుడు ఈ డబ్బును సమకూర్చడం ప్రభుత్వానికి అదనపు భారంగా మారుతున్నది. పైగా ఈ ప్రాజెక్టులన్నింటినీ ఒకట్రెండు సంవత్సరాల్లోనే పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా ఎలక్షన్లలో లబ్ధి పొందాలని యోచిస్తోంది.కానీ, రెండేండ్లలో ఈస్థాయిలో డబ్బులు హెల్త్ కోసమే ఖర్చు చేసే సత్తా ప్రస్తుతం ప్రభుత్వ ఖజనాకు లేనందున కార్పొరేషన్ ఆలోచనను తెరమీదకు తీసుకొచ్చారు. దీంతో మిషన్ భగిరథ తరహాలో హెల్త్‌లోనూ కార్పొరేషన్‌ఏర్పాటు చేసి సుమారు రూ.10 నుంచి 15 వేల కోట్లు అప్పు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఒక వేళ కార్పొరేషన్‌ఏర్పాటుకు కేబినేట్‌అంగీకరించని యెడల ఇప్పుడున్న పరిస్థితుల్లో కొత్త మెడికల్ కాలేజీలు, దవాఖాన్లు నిర్మాణాలు ముందుగు సాగడం కష్టమని స్వయంగా ఆఫీసర్లే చెబుతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం టీఎస్ఎంఎస్ఐడీసీ ఉన్నప్పటికీ దానికి కొన్ని పరిమితులు ఉండటం వలన లోన్లు తీసుకోవడం ఇబ్బందిగా మారింది. దీంతో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సిద్ధం కావడం గమనార్హం.

# పీఎం కేర్స్ ఫండ్ లో కనిపించని ఫలితాలు

న్యూఢిల్లీ, : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీఎం కేర్స్ నిధి కార్యక్రమం ఆశించిన ఫలితాలను రాబట్టడంలో విఫలమైంది. విరాళాల రూపం వచ్చిన మొత్తంలో సగం కూడా ఖర్చు చేయడం లేదు. అంతేకాదు పీఎం కేర్స్ కింద కొనుగోలు చేసిన మేడిన్ ఇండియా వెంటిలేటర్లు గొడ్లకు పరిమితం కావడం విమర్శలకు దారితీస్తోంది.కరోనా సమయంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పీఎం కేర్స్ ఫండ్‌ను ప్రారంభించారు ప్రధాని నరేంద్ర మోడీ. అన్ని రకాల అత్యవసర వైద్యలు అందించేందుకు నిధులు సమకూర్చేందుకు ఇది ఏర్పాటయ్యింది. తొలి ఏడాది కేర్స్ ఫండ్‌కు 7 వేల 14 కోట్ల రూపాయల విరాళంగా వచ్చాయి. అందులో 3 వేల 976 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చయ్యాయి. 2020 మార్చి నుంచి 2021 మార్చి మధ్య కాలంలో కేర్స్ ఫండ్‌కు 7 వేల 676 కోట్ల రూపాయలు విరాళంగా అందాయి. ఈ మొత్తంలో 495 కోట్ల రూపాయలు విదేశాల నుంచి వచ్చాయి. కాగా, అంతకు ముందు సంవత్సరం ఖర్చు కాని 3 వేల 77 కోట్లతో పాటు వడ్డీ రూపంలో సమకూరిన 235 కోట్ల రూపాయలతో పీఎం కేర్స్ నిధి 10 వేల 990 కోట్ల రూపాయలకు చేరింది. అయితే ఇందులో 64 శాతం నిధులు ఖర్చే కాలేదు.గత ఏడాది మార్చిలో పీఎం కేర్స్ నుంచి 3 వేల 976 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అందులో 6 కోట్ల 60 లక్షల డోసుల కరోనా వ్యాక్సీన్ కోసం 13 వందల 92 కోట్ల రూపాయలు చెల్లించారు. అలాగే, 50 వేల మేడ్ ఇన్ ఇండియా వెంటిలేటర్ల కొనుగోలుకు మరో 13 వేల 11 కోట్ల రూపాయలు వెచ్చించారు. అయితే, పలు పీఎం కేర్స్ ఫండ్స్‌తో కొన్న వెంటిలేటర్లలో చాలా వరకు నిరుపయోగంగా మిగిలిపోయాయి. లోపాల కారణంగా కొన్ని మూలకు చేరితే శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఇంకొన్నింటిని పక్కన పెట్టారు. గత ఏడాది నవబంర్‌లో జమ్మూ-కాశ్మీర్లో నిర్వహించిన ట్రయల్ రన్‌లో వంద వెంటిలేటర్లు పనిచేయలేదు. అలాగే, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ ఆస్పత్రుల్లో కూడా ఉపయోగించే సిబ్బంది లేకపోవడం వల్ల వెంటిలేటర్లను పక్కనపెట్టేసిన విషయం గత మే నెలలో వెలుగు చూసింది.ఇదిలా ఉంటే, 2020 లాక్‌డౌన్ సమయంలో తీవ్ర ఇబ్బందులు పడ్డ వలస కూలీల కోసం వెయ్యి కోట్ల రూపాయలు పక్కన పెట్టారు. అలాగే, సెకండ్ వేవ్ సమయంలో నెలకొన్ని తీవ్ర ఆక్సిజన్ కొరతను అధిగమించేందుకు 162 ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు చేశారు. దీని కోసం 201 కోట్ల రూపాయలు వెచ్చించారు. అలాగే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని ల్యాబ్‌లో కరోనా టీకాలను పరీక్షించి విడుదల చేసేందుకు 20 కోట్ల రూపాయలు వెచ్చించారు. బీహార్లోని పాట్నా, ముజాఫర్‌పూర్‌లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు కరోనా ఆస్పత్రులతో పాటు వివిధ రాష్ట్రాల్లో 16 కరోనా టెస్ట్ ల్యాబ్‌ల కోసం 50 కోట్ల రూపాయల ఖర్చయ్యింది. మొత్తానికి పీఎం కేర్స్ ఫండ్‌కు భారీగా విరాళాలు వస్తున్నా వాటిని వినియోగానికి మాత్రం ప్రభుత్వం సరైన శ్రద్ధ చూపడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

# వ్యాక్సిన్ తీసుకుంటే కరోనా టెస్ట్ అవసరంలేదు



పారిస్: ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు తగ్గుముఖం పట్టాయి. ఒమిక్రాన్ వేరియంట్ వ్యాక్తి కూడా నెమ్మదించింది. దీంతో దేశాలు ఒక్కోక్కటిగా కరోనా ఆంక్షలను ఎత్తివేస్తున్నాయి. తాజాగా విదేశీ ప్రయాణికులపై విధించిన ఆంక్షలను ఫ్రాన్స్ సడలించింది. వ్యాక్సిన్ తీసుకున్నవారు కరోనా నెటెటివ్ సర్టిఫికెట్ చూపించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ప్రకటించింది.
ఇది శనివారం నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఏ దేశం నుంచైనా ఫ్రాన్స్ వచ్చేవారు వ్యాక్సిన్ తీసుకున్నట్లు సర్టిఫికెట్ చూపిస్తే సరిపోతుందని ప్రకటించింది. గ్రీన్ లిస్ట్‌లోని దేశాల నుంచి వచ్చేవారు ఒకవేళ వ్యాక్సిన్ తీసుకోనట్లయితే కొవిడ్ నెగెటివ్ సర్టిఫికెట్ చూపించాల్సి ఉంటుందని తెలిపింది. అయితే వారు క్వారంటైన్‌లో ఉండాల్సిన అవసరం లేదని వెల్లడించింది. కాగా, ఆరెంజ్ జాబితాలో ఉన్న దేశాల నుంచి వచ్చేవారు మాత్రం ఫ్రాన్స్‌కు ఎందుకు వస్తున్నారో సరైన కారణం చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అదేవింధంగా ప్రయాణానికి ముందే కరోనా పరీక్షలు చేయించుకోవాలని, తప్పనిసరిగా నెగెటివ్ రిపోర్ట్ చూపించాల్సి ఉంటుందని వెల్లడించింది. దేశంలో కరోనా కేసులు పెరగడంతో గత డిసెంబర్‌లో ప్రభుత్వం ఆంక్షలను కఠినతరం చేసింది.

# రైతులకు పెట్టుబడి కష్టాలు



మెదక్, : పంట రుణాల కోసం రైతులు పడుతున్న తిప్పలు అన్నీ ఇన్నీ కావు. వ్యవసాయ రుణాలు పొందాలంటే రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు బ్యాంకులో తనఖా పెట్టాల్సిందే. తనఖా పెట్టినా రైతులకు సకాలంలో రుణాలు అందని పరిస్థితి ఉంది. మరోవైపు పంటల సాగు పెట్టుబడి ఏటా పెరుగుతూనే ఉంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఆర్‌బీఐ రైతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంది. అయితే బ్యాంకర్ల తీరు మాత్రం రైతులకు ఏమాత్రం మింగుడుపడని విధంగా ఉంది. ప్రతీ ఏటా బ్యాంకర్లు పంట రుణాల లక్ష్యం పెట్టుకున్నప్పటికీ రెండేళ్లుగా లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వడం లేదు. ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులకు రూ.720 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా రూ.450 కోట్ల రుణాలు మాత్రమే పంపిణీ చేశారు. రబీలో రూ.480 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించగా డిసెంబర్ వరకు రూ.60 కోట్ల రుణాలు ఇచ్చారు. రైతులకు రుణాల మంజూరులో బ్యాంకర్లు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదు. తనఖా లేకుండా రుణాలు ఇచ్చే మొత్తాన్ని రూ.1.60 లక్షలకు పెంచిన నేపథ్యంలో రుణాల మంజూరులో బ్యాంకర్ల వైఖరి మారుతుందో లేదో వేచి చూడాలి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్‌బీఐ రైతులకు ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. పంట రుణ పరిమితిని రూ.1.60 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం రైతులకు మేలు చేయనుంది. ఇకపై రైతులు తనఖా పెట్టకుండానే రూ.1.60 లక్షల వరకు రుణాలు పొందవచ్చు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి ఇది అమలు కానుంది. దీంతో జిల్లాలోని సన్న, చిన్నకారు రైతులకు ఎంతో మేలు జరగనుంది. మెదక్ జిల్లాలో 2.50 లక్షలకు పైగా రైతులు ఉన్నారు. వీరిలో ప్రతీ ఏడాది 1.50 లక్షల మంది రైతులు వేర్వేరు బ్యాంకుల్లో వ్యవసాయ పంట రుణాలు తీసుకుంటున్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను పరిగణలోకి తీసుకుని పంటల వారిగా రైతులకు బ్యాంకర్లు రుణాలు అందిస్తుంటారు.
రైతులు పంట రుణాలు పొందాలంటే తప్పనిసరిగా తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు బ్యాంకుల వద్ద తనఖా పెట్టాల్సిందే. ఎలాంటి పూచీకత్తు లేకుండా రైతులకు రూ. లక్షలోపు రుణాలు ఇవ్వాలని నిబంధన ఉంది. అయినప్పటికీ చాలా చోట్ల బ్యాంకర్లు తప్పనిసరిగా తనఖా పెట్టుకుంటున్నారు. అయితే తాజాగా ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో ఎలాంటి తనఖా లేకుండా రైతులు రూ.1.60 లక్షల వరకు రుణాలు పొందవచ్చు. రుణ పరిమితి పెరగడం వల్ల రైతులు పంటల సాగుకు అవసరమైన డబ్బుల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ.8 వేల ఆర్థిక సహాయం అందజేస్తోంది. ఎకరాకు ఇచ్చే ఆర్థిక సహాయం రూ.10వేలకు పెంచనుంది. దీంతో రైతులకు మేలు జరగనుంది. దీనికితోడు ఇటీవల కేంద్ర ప్రభుత్వం 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు రూ.6 ఆర్థిక సహాయ అందజేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో రైతులకు పెట్టుబడి కష్టాలు తీరనున్నాయి.

# మాజీ మంత్రి పక్కచూపులు

ఒంగోలు, : పాలేటి రామారావు. చీరాల మాజీ ఎమ్మెల్యే. 1994, 1999లో చీరాల నుంచి టీడీపీ తరఫున రెండుసార్లు గెలిచారు. 1994లో కొణిజేటి రోశయ్యపై గెలుపొందటంతో ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రి అయ్యారు పాలేటి. ఆ తర్వాత చీరాలను పదేళ్లపాటు శాసించారు. 2004లో తిరిగి కొణిజేటి రోశయ్యపై ఓడి 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరిపోయారు. ఆ తర్వాత వైసీపీలో చేరినా 2019 ఎన్నికల టైమ్‌కు మళ్లీ టీడీపీలోకి ఎంట్రీ ఇచ్చారు. కొద్దికాలానికే ఎమ్మెల్యే కరణం బలరాం ఆయన తనయుడు కరణం వెంకటేష్‌తో కలసి వైసీపీ గూటికి చేరుకున్నారు పాలేటి. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మినహా ఎప్పుడూ ఓ స్థిరమైన ఆలోచన లేదనే విమర్శ పాలేటిపై ఉంది.పాలేటి రామారావు పొలిటికల్ కెరియర్‌ను పరిశీలిస్తే.. ఆయన ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో.. ఎవరికి మద్దతుగా నిలుస్తారో చెప్పడం కష్టమంటారు అనుచరులు. అప్పట్లో ఎన్టీఆర్ గాలిలో కొణిజేటి రోశయ్యపై గెలిచారన్న క్రెడిట్ తప్ప రాజకీయంగా ఆయన సాధించిందేమీ లేదని స్థానికంగా చెప్పుకొంటారు. ఆయన ఉన్న పార్టీలో తనకు పనులు జరుగుతున్నంత వరకూ ఓకే.. లేకపోతే పెట్టే బేడా సర్దేస్తారనే విమర్శ ఉంది. ఇప్పటి వరకూ రాజకీయ మిత్రులుగా ఉన్న పాలేటి.. ఎమ్మెల్యే కరణం బలరాం మధ్య కోల్డ్‌వార్ నడుస్తోందట. ఇటీవల అనుచరులతో వరస సమావేశాలు నిర్వహిస్తోన్న పాలేటి.. తనను రాజకీయంగా పక్కన పెట్టారని.. బలరాం గెలుపుకోసం తాను ఎంతో కృషి చేసినా అన్యాయం చేస్తున్నారని వాపోయారట. ప్రస్తుతం వైసీపీలో తన మాట చెల్లుబాటు కావటం లేదని.. పనులు కాకుండా ఓ కీలక నేత అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారట పాలేటి.ఎలాగూ టీడీపీ చీరాల నియోజకవర్గం బెర్తు ఖాళీగా ఉండటంతో అక్కడ ఓ కర్చీఫ్ వేసేందుకు సిద్దమవుతున్నారనే టాక్ నడుస్తోందట. ఇప్పటి వరకూ నేతలంతా పాలేటిని వాడుకుని వదిలేశారన్న సింపతి వర్కవుటైతే ఇంకోసారి ఎమ్మెల్యేగా గెలవాలన్న ఆశలోఉన్నారట. సరిగ్గా ఇదే సమయంలో ఆయన అనుచరుడు గవిని శ్రీనివాసరావు చేసిన కామెంట్స్ దుమారం రేపుతున్నాయి. చీరాల మాజీ ఎంపీపీ, ప్రస్తుతం ఏపీ పట్టణ మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్ డైరెక్టరైన గవినిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. అంబేద్కర్‌ను దూషించారని ఆరోపిస్తూ వైసీపీ నేత ఇచ్చిన ఫిర్యాదు మేరకే గవినిపై కేసు పెట్టారు. ఇదే అంశంపై జిల్లాలో ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ఆందోళనలు చేపట్టడంతో రాజకీయం హీటెక్కింది.తాజా వివాదంలోకి ఎంట్రీ ఇచ్చిన పాలేటి.. తన అనుచరుడు గవిని తరఫున క్షమాపణలు కూడా చెప్పారట. అయిప్పటికీ దళిత సంఘాలు గవినిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో పాలేటికి ఏమీ పాలుపోవడం లేదట. తన ఒక్కగానొక్క ప్రధాన అనుచరుడ్ని ఈ వివాదం నుంచి ఎలా బయటపడేయాలో అర్థం కావడం లేదట పాలేటికి. రాజకీయంగా తిరిగి కరణం దగ్గరకో లేక ఇతర వైసీపీ నేతల వద్దకో వెళ్లి కేసు రాజీ చేయించలేకపోతున్నారట. పాలేటి టీడీపీలోకి వెళ్తున్నారన్న ప్రచారంతో వైసీపీ నేతలు ఆయనకు సహకరించే పరిస్థితి లేదని టాక్.
అటు టీడీపీ నుండి స్పష్టత లేకపోవటం.. ఆయనపై చంద్రబాబుకు సరైన నమ్మకం లేక.. విపక్ష పార్టీ నేతలు కూడా పరోక్షంగానైనా మద్దతిచ్చే అవకాశం కనిపించడం లేదు.బీసీలు ఎక్కువగా ఉండే చీరాలలో తానే పెద్ద బీసీ నేతను అని చెప్పుకొంటారు పాలేటి. అయితే తమకు ఆయన చేసింది ఏమీ లేదని నిట్టూరుస్తూ బీసీ నేతలు పాలేటి వెంట నిలవడం లేదట. దీంతో మాజీ మంత్రి అవుట్ డేటెడ్ లీడర్‌గా మారిపోయారన్న అభిప్రాయం జనాల్లో ఉన్నట్టు అనుచరులే చెవులు కొరుక్కుంటున్నారట. మరి.. కేసు నుంచి అనుచరుడిని ఎలా కాపాడుకుంటారో.. రాజకీయ భవిష్యత్‌ను ఏ విధంగా చక్కదిద్దుకుంటారో చూడాలి

# అదాని 25వ స్థానానికి పతనం



న్యూఢిల్లీ : తీవ్ర ఆర్థిక మోసాల ఆరోపణలు ఎదుర్కొంటున్న గౌతం అదాని సంపద క్రమంగా హరించుకుపోతోంది. హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌తో అదాని కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో రోజురోజుకు బొక్కబోర్ల పడుతున్నాయి. దీంతో అదాని సంపద లక్షల కోటు ఆవిరవుతోంది. వరుస పతనంతో అదాని సంపద తాజాగా 50 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.3.9 లక్షల కోట్లు)కు పడిపోయిందని ఫోర్బ్స్ సోమవారం వెల్లడించింది. దీంతో ప్రపంచ కుబేరుల జాబితాలో అదాని స్థానం 25కు పడిపోయిందని ఫోర్బ్స్ రియల్‌టైం బిలియనీర్ ఇండెక్స్ తెలిపింది. గుజరాత్‌కు చెందిన ఈ పెట్టుబడిదారుడు నెల క్రితం 147 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.12 లక్షల కోట్ల పైగా) సంపదతో ప్రపంచంలోనే రెండో స్థానంలో, ఆసియాలో అతిపెద్ద కుబేరుడిగా ఉన్నారు. ముకేశ్ అంబానీ ప్రపంచంలో 85 బిలియన్ డాలర్ల సంపదతో ఎనిమిదో స్థానంలో నిలిచారు. అదాని కంపెనీలు తీవ్ర ఎకౌంట్స్ మోసాలకు, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటున్నాయని హిండెన్‌బర్గ్ తన రిపోర్ట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ దెబ్బకు అదానిపై జాతీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లు విశ్వాసాన్ని కోల్పోయారు. దీంతో అదాని గ్రూపు కంపెనీల్లోని షేర్లను కొనడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ఈ ప్రభావంతో ఆ స్టాక్స్ విలువ నెల రోజులగా క్రమంగా పడిపోతోంది. అదాని ఎంటర్‌ప్రైజెస్ షేర్ విలువ మరో 6.37 శాతం లేదా రూ.109.70 పతనమై రూ.1,613కు దిగజారింది. 2022 నవంబర్‌లో ఈ స్టాక్ రూ.4,190 గరిష్ట స్థాయి వద్ద ట్రేడింగ్ అయ్యింది. అదాని ట్రాన్స్‌మిషన్, అదాని టోటల్ గ్యాస్, గ్రీన్ ఎనర్జీ సూచీలు పడిపోతూనే ఉన్నాయి. అదానీ గ్రూప్‌లోని తొమ్మిది స్టాక్స్ నష్టాల్లోనే ముగిశాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ ఐదు శాతం మేర నష్టపోయాయి. ఎన్‌డిటివి 3.75 శాతం, అదానీ విల్మార్ 2.38 శాతం, అంబుజా సిమెంట్ 1.09, అదానీ పవర్ ఐదు శాతం, అదానీ పోర్ట్స్ 0.24 శాతం, ఎసిసి 0.87 శాతం చొప్పున నష్టాలతో ముగిశాయి. గడిచిన జనవరి 24న అమెరికా షార్ట్ షెల్లర్ కంపెనీ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికలో అదానిపై తీవ్ర ఆర్థిక ఆరోపణలు చేసిన విషయం తెలిసందే. అప్పటి నుంచి ఇప్పటి వరకు అదాని కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 135 బిలియన్ డాలర్లకు పైగా ఆవిరయ్యిందని అంచనా. అదాని కంపెనీల పరపతిపై తీవ్ర అనుమానాలు, అరోపణలు చోటు చేసుకుంటున్న క్లిష్ట సమయంలోనూ విత్త సంస్థలు అప్పులివ్వడానికి ముందుకు రావడం గమనార్హం. అదాని గ్రూపునకు మరిన్ని అప్పులిస్తామని బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎండి సంజీవ్ చద్దా పేర్కొన్నారు. పూచీకత్తు ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తే రుణాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదన్నారు. అయితే ఇప్పటి వరకు అదాని కంపెనీలకు బిఒబి ఎంత అప్పులిచ్చిందనే విషయాన్ని ఆయన వెల్లడించకపోవడం విశేషం.

# 'ఉత్తర కొరియా చేసిన పనికి..
# లక్షలాది ప్రాణాలు ప్రమాదంలో..!'



సియోల్: అణ్వాయుధ పరీక్షల తో ఉత్తర కొరియా తరచూ వార్తల్లో నిలుస్తుంటుంది. అయితే, ప్రపంచంలోనే అత్యంత బలమైన అణుసామర్థ్యం కలిగిన దేశంగా ఎదగాలన్న దాని ఆకాంక్ష.. సొంత ప్రజలనే కాదు, పొరుగున ఉన్న దక్షిణ కొరియా , చైనా , జపాన వాసుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోంది. ఉత్తర కొరియాలోని 'పుంగేరి' భూగర్భ అణుపరీక్షా కేంద్రం కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, దీంతో ప్రజలకు రేడియోధార్మికత ముప్పు పొంచి ఉందని సియోల్ ఆధారిత ఓ మానవ హక్కుల సంఘం తన తాజా అధ్యయనంలో పేర్కొంది. ప్యాంగ్యాంగ్ ఏడో అణు పరీక్షకు సిద్ధమవుతోందని వార్తలు వస్తోన్న వేళ ఈ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా, దక్షిణ కొరియా ప్రభుత్వ వివరాల ప్రకారం.. ఉత్తర కొరియా 2006-17 మధ్యకాలంలో ఉత్తర హమ్‌గ్యోంగ్ ప్రావిన్స్‌లోని పుంగేరి సైట్‌లో రహస్యంగా ఆరు అణ్వాయుధ పరీక్షలు నిర్వహించింది. ఈ క్రమంలోనే.. ఇక్కడి నుంచి భూగర్భ జలాల ద్వారా రేడియోధార్మిక పదార్థాలు ప్రస్తుతం స్థానికంగా ఎనిమిది నగరాలు, కౌంటీల్లో విస్తరించి ఉండొచ్చని 'ట్రాన్సిషనల్ జస్టిస్ వర్కింగ్ గ్రూప' తన అధ్యయనంలో అంచనా వేసింది. ఈ ప్రాంతాల్లో పది లక్షలకుపైగా జనాభా నివసిస్తోంది. తాగునీటితో సహా రోజువారీ కార్యకలాపాల్లో వారు భూగర్భ జలాలను వినియోగిస్తున్నారు. ఉత్తర కొరియా నుంచి పొరుగున ఉన్న దక్షిణ కొరియా, చైనా, జపాన్‌లకు అక్రమంగా రవాణా అయ్యే వ్యవసాయ, మత్స్య ఉత్పత్తుల కారణంగా.. అక్కడి ప్రజలూ కొంతవరకు ప్రమాదంలో పడొచ్చని నివేదిక పేర్కొంది. 2015లోనే దక్షిణ కొరియా ఆహార భద్రతా సంస్థ.. తాము దిగుమతి చేసుకున్న పుట్టగొడుగుల్లో సాధారణం కంటే తొమ్మిది రెట్లు ఎక్కువగా రేడియోధార్మిక సీజీయం ఐసోటోపులను గుర్తించింది. చైనా ఉత్పత్తులుగా వాటిని విక్రయించినప్పటికీ.. వాస్తవానికి అవి ఉత్తర కొరియాలో పండించినవేనని పేర్కొంది. మరోవైపు.. భూగర్భ జలాల కలుషితాల ఆరోపణలను ఉత్తర కొరియా కొట్టిపారేస్తూ వస్తోంది. అణు పరీక్షల తరువాత ఎటువంటి హానికరమైన పదార్థాలు లీక్ కాలేవని పేర్కొంది. అయితే, ఇందుకు సంబంధించిన సాక్ష్యాలను మాత్రం అందించలేదు. 2018లో పుంగేరి న్యూక్లియర్ టెస్ట్ సైట్‌లోని కొన్ని సొరంగాలను పరిశీలించేందుకు వెళ్లిన కొంత మంది విదేశీ జర్నలిస్టుల 'రేడియేషన్ డిటెక్టర్ల'నూ జప్తు చేసింది. 'ఉత్తర కొరియా అణు పరీక్షలు.. అక్కడి ప్రజలకు మాత్రమే కాకుండా, పొరుగు దేశాల్లో నివసించేవారి ఆరోగ్యానికీ హాని కలిగించగలవని నిరూపించడంలో ఈ నివేదిక కీలకమైనది' అని గ్రూప్ చీఫ్, అధ్యయన సహ రచయిత హూబర్ట్ యంగ్ హ్వాన్ లీ తెలిపారు. ఈ నేపథ్యంలో పుంగేరి పరిసరాల్లోని ప్రజలకు రేడియేషన్ పరీక్షలు నిర్వహించాలని, అంతర్జాతీయ విచారణ చేపట్టాలని కోరారు. ఐరాస, ఇతర ప్రభుత్వ నివేదికలు, అణు, వైద్య నిపుణులతోపాటు ఉత్తర కొరియానుంచి తప్పించుకు వచ్చిన పౌరుల సమాచారం విశ్లేషణ ఆధారంగా ఈ అధ్యయనం రూపొందించారు.

# డిఏ పెంచాల్సిందే : బెంగాల్ ఉద్యోగుల 48 గంటల పెన్‌డౌన్ ప్రారంభం



కొల్‌కతా : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డిఎ పెంచాలని డిమాండ్ చేస్తూ పశ్చిమబెంగాల్ ఉద్యోగులు 48 గంటల పెన్‌డౌన్‌ను సోమవారం ప్రా రంభించారు. పెన్‌డౌన్‌లో పాల్గంటే కఠిన చర్యలు తీసుకుంటామను రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులను లెక్క చేయకుండా ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల ఐక్య పోరాట వేదిక 'సంగ్రామి జౌతా మంచా' పిలుపుతో ఉద్యోగులు పెన్‌డౌన్‌లో పాల్గంటున్నారు. రైటర్స్ బిల్డింగ్‌లోని వివిధ శాఖల ఉద్యోగులతో పాటు నూతన సచివాలయం, కోర్టులు, పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల ఉద్యోగులు పెన్‌డౌన్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర రాజధానితోపాటు సియురి, బీర్భూం, మేదినీపూర్, నదియా, మాల్దా, ముర్షిదాబాద్, హౌరా, హుగ్లీ తదితర జిల్లాల ఉద్యోగులు పెన్‌డౌన్‌లో పాల్గొన్నారు. 'కరువు భత్యం క్రమబద్ధీకరణ, అవినీతి రహిత నియామకాల కోసం పెన్‌డౌన్ చేస్తున్నాం. డిఎ మూడు శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మేం దిగ్భ్రాంతికి గురయ్యాం. మేం మా ఆందోళనను కొనసాగిస్తాం' అని ఉద్యోగులు చెప్పారు. ఉద్యోగులకు మూడు శాతం డిఎ పెంచుతున్నట్లు ఈ నెల 15న బడ్జెట్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 'ఈ పెంపును మేం అంగీకరించం. మేం బిచ్చగాళ్లం కాదు. మా అర్హత ప్రకారం మేం డిమాండ్ చేస్తున్నాం. మేం వెనక్కి తగ్గం' అని ఉద్యోగులు తేల్చిచెప్పారు. మరోవైపు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, గత కొన్ని రోజులుగా కోల్‌కత్తా నడిబడ్డున ఉను షాహిద్ మినార్ గ్రౌండ్స్‌లో 'సంగ్రామి జౌత మంచా' బ్యానర్‌తో పలువురు ఉద్యోగులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.

# ఓట్ల కోసం మత ఘర్షణలు రాజేస్తున్న బిజెపి

## - సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ:ఓట్ల కోసం బిజెపి మత ఘర్షణలకు ఆజ్యం పోస్తోందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. నాడిక్కడ సిపిఎం కేంద్ర కార్యాలయంలో ఏచూరి మీడియాతో మాట్లాడారు. ఓట్ల కోసం రాష్ట్రాల్లో మత ఘర్షణలు రెచ్చగొట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్దలకు అలవాటుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కేరళలో మాత్రమే కాదని, దేశంలోని అన్ని బిజెపియేతర రాష్ట్రాల్లోనూ మతాల మధ్య చిచ్చు రాజేసి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి కుట్రలు పన్నుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మత ఘర్షణలపై ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా కేంద్ర ప్రభుత్వం కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీగాని సమస్యను పరిష్కరించే ప్రయత్నం కూడా చేయడంలేదని ఏచూరి విమర్శించారు. పైగా ప్రతిపక్షాలపై బురద జల్లుతున్నారని ఆయన వాపోయారు. ప్రతిపక్షాలకు కళంకం అంటగట్టడంలో బిజెపి మాత్రమే ఎక్స్‌పర్ట్ అని ఆయన ఎద్దేవా చేశారు. కాగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభ చైర్మన్ అనుసరించిన తీరుపై కూడా ఏచూరి విమర్శలు గుప్పించారు. అదానీ అవినీతిపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు రూల్ నెంబర్ 267 కింద తీర్మానాలు సమర్పించడంపై రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని ఏచూరి అన్నారు. రాజ్యసభ సభ్యులు ప్రభుత్వం నుంచి ప్రజల పక్షాన సభ్యులు నోటీసులు ఇవ్వడం, సమాధానాలు రాబట్టుకోవడం ప్రజాస్వామ్యంలో పరిపాటి అని ఏచూరి తెలిపారు. రోజూ నోటీసులిస్తున్నారని పేర్కొంటూ సదరు సభ్యులపై రాజ్యసభ చైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ఎంపిలు రోజూ తీర్మానాలు ఇవ్వవచ్చని రాజ్యసభ నిబంధనలే చెబుతున్నాయని ఏచూరి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# యుపిలో విధాన సభ వద్ద జర్నలిస్టులపై మార్షల్స్ దాడి - డియుజె ఖండన



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో విధానసభ వద్ద జర్నలిస్టులు, కెమెరామెన్లపై మార్షల్స్ దాడికి పాల్పడ్డారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన శివపాల్ యా దవ్, తన పార్టీకి చెందిన మరికొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న చౌదరి చరణ్ సింగ్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఆ ఆందోళనను కవర్ చేయకుండా మార్షల్స్ అడ్డుకున్నారు. జరులిస్టులు, కెమెరామెన్లపై దాడికి దిగారు. మార్షల్స్ విధి నిర్వహణ అసెంబ్లీకే పరిమితం. వారు అసెంబ్లీలో మాత్రమే విధులు నిర్వహించాలి. ఇలాంటి ప్రాంతాలు పోలీసుల ఆధీనంలో ఉంటాయి. అయినా జర్నలిస్టులపై దాడి చేయడానికి మార్షల్స్ అసెంబ్లీ లోపల నుంచి రావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విధానసభ వద్ద జర్నలిస్టులు, కెమెరామెన్లపై మార్షల్స్ దాడిని ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ తీవ్రంగా ఖండించింది. ఉద్దేశపూర్వకంగానే మార్షల్స్ ఈ దాడి చేశారని, అందుకు తగిన వీడియో ఆధారాలు ఉన్నాయని డియుజె తెలిపింది. యుపిలోని యోగి ఆధిత్యనాథ్ ప్రభుత్వం అక్రమాలు, దుర్మార్గాలను వెల్లడిస్తును జరులిస్టులపై వివిధ ఏజెన్సీలు ప్రతీకార దాడులు, విచారణలు, అరెస్టులకు పాల్పడుతున్నాయని డియుజె విమర్శించింది. తాజాగా మీడియా ప్రతినిధులపై జరిగిన భౌతిక దాడిపై డియుజె దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. దాడికి పాల్పడిన మార్షల్స్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది.

# శ్రీలంక.. మళ్ళీఎన్నికలు వాయిదా?



దివాళా తీసిన శ్రీలంక వచ్చే నెలలో జరగాల్సిన స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికి సిద్ధంగా ఉందని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఈ రోజు ప్రతిపక్షాల నిరసనల నేపథ్యంలో పార్లమెంటును వాయిదా వేయవలసి వచ్చింది. తీవ్రమైన ఆర్థిక సంక్షోభంపై నెలల తరబడి నిరసనల తర్వాత జూలైలో పదవీ బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు మార్చి 9 నాటి ఓటింగ్ కీలకమైన పరీక్ష కానుంది. ఎన్నికల కమిషన్ కోర్టుకు తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఇంధనం లేదా పోలింగ్ బూత్‌లకు పోలీసు రక్షణ కోసం నిధులు ఇవ్వడానికి ట్రెజరీ నిరాకరించినట్లు తెలిసింది. ఎన్నికల కమిషన్ చీఫ్ నిమల్ పుంచిహెవా మాట్లాడుతూ.. 'సకాలంలో ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చాను. కానీ, ప్రభుత్వం అవసరమైన నిధులను విడుదల చేయనందున దానిని చేయలేమని ఇప్పుడు కోర్టుకు తెలియజేస్తున్నాను." అని అన్నారు. దేశ ఆదాయం జీతాలు, పింఛన్లు, అవసరమైన సేవలను నిర్వహించడానికి సరిపోదు కాబట్టి ఎన్నికలు అసాధ్యమని అధ్యక్షుడు గతంలో చెప్పారు. నిరసనకారులు అధ్యక్ష భవనంపై దాడి చేయడంతో గొటబాయ రాజపక్సే స్థానంలో వచ్చిన విక్రమసింఘే, అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి బెయిలౌట్ పొందే ప్రయత్నంలో పన్నుల పెంపుదల, ధరల పెరుగుదలను అమలు చేశారు. ఓటరు పరిశీలనను నివారించి అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపీలు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేయడంతో పార్లమెంట్ మంగళవారం వాయిదా పడింది. ప్రజాస్వామ్యాన్ని అణిచివేసేందుకు, ఎన్నికలను విధ్వంసం చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని ఉపయోగిస్తోందని ప్రతిపక్ష ఎంపీ విమల్ వీరవన్స అన్నారు. ఈ నేపథ్యంలో శ్రీలంక అత్యున్నత న్యాయస్థానం గురువారం తీర్పు వెలువరించే అవకాశం ఉంది, అయితే ఎన్నికలు ముందుకు సాగాలని న్యాయమూర్తి ఆదేశించినప్పటికీ కొనసాగించడానికి ప్రభుత్వం వద్ద నగదు ఉందా అనేది అస్పష్టంగా ఉంది. ఎన్నికలను నిర్వహించడానికి దాదాపు 10 బిలియన్ రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడింది. దాదాపు 22 మిలియన్ల మంది ప్రజలకు నివాసంగా ఉన్న శ్రీలంక, అధిక ద్రవ్యోల్బణంతో పాటు నిత్యావసరాల కొరతను ఒక సంవత్సరానికి పైగా చవిచూసింది. దేశం అతిపెద్ద ద్వైపాక్షిక రుణదాత అయిన చైనా ఇప్పటివరకు రుణ చెల్లింపులపై రెండేళ్ల తాత్కాలిక నిషేధాన్ని మాత్రమే అందించిందని శ్రీలంక ప్రభుత్వ ప్రతినిధి బందుల గుణవర్ధన విలేకరులతో అన్నారు.

# ఏడాదిగా ఎటుచూసినా విధ్వంసమే..
# 7వేలమంది మృత్యుఒడిలోకి..!



ఉక్రెయిన్ పై రష్యా యుద్ధాన్ని ప్రారంభించి ఏడాది కావస్తోంది. ఫిబ్రవరి 24, 2022న తెల్లవారుజామున సైనికచర్య ప్రారంభమైంది. ఈ చర్యతో ప్రపంచదేశాలు ఉలిక్కిపడ్డాయి. కొద్ది రోజుల్లో ముగుస్తుందిలే అనుకున్న ఈ దాడికి ఏడాది పూర్తవుతున్నా.. ముగింపు మాత్రం దొరకడం లేదు. ఈ క్రమంలో ఎన్నో బాంబులు మోగాయి. క్షిపణులు పేలాయి. ఇళ్లు, జీవితాలు కూలాయి. అప్పటికే ఆఫ్ఘానిస్థాన్ మానవ సంక్షోభంతో తల్లడిల్లిన అంతర్జాతీయ సమాజం ముందు ఉక్రెయిన్ సంక్షోభం వచ్చిపడింది. ఈ యుద్ధం కారణంగా ఇప్పటి వరకూ ఉక్రెయిన్‌లో వేల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలు వదిలారు. సుమారు 80 లక్షల మంది సొంత ప్రాంతాలను వీడారు. అన్నింటిని వదిలి కొందరు దేశం దాటగా, మరికొందరు స్వదేశంలోనే కాస్త సురక్షిత ప్రాంతానికి వెళ్లారు. ఇలా వెళ్లే క్రమంలో గమ్యం చేరుకోకముందే బాంబుల మోతలో కొందరు మరణించారు. పరాయి దేశం వెళ్లిన యువతుల అక్రమరవాణా గురించి వార్తలు వినిపించాయి. ఇంకా దారుణం ఏంటంటే.. మగవారు యుద్ధం కోసం ఉక్రెయిన లో ఉండిపోతే.. వారిని వదల్లేక, వారిని మళ్లీ చూస్తామో లేదోనని కుటుంబ సభ్యులు దు:ఖించిన దృశ్యాలు ఇంకా ఎవరూ మరవనేలేదు. ఈ క్రమంలో యుద్ధం రెండో ఏడాది కొనసాగేలా కనిపిస్తోంది. ఐరాస మానవ హక్కుల కమిషన్ గణాంకాల ప్రకారం.. ఫిబ్రవరి 13 వరకు ఉక్రెయిన్‌లో 7,199 మంది సాధారణపౌరులు ప్రాణాలు కోల్పోయారు. 11,800 మంది గాయపడ్డారు. ఈ యుద్ధంతో సరఫరా గొలుసు దెబ్బతిన్నది. దాంతో అంతర్జాతీయంగా ఆహార, ఇంధన ధరలు భారీగా పెరిగాయి. ఇప్పుడు ప్రపంచంలో నెలకొన్న మాంద్యం భయాలకు ఈ యుద్ధమే కీలక కారణం. ఇక రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధం ఇన్ని నెలలు కొనసాగడానికి ప్రధానం కారణం.. అమెరికా దాని మిత్రదేశాల నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న భారీ సాయమే. ఇప్పటివరకు ఒక్క అమెరికా నే 50 బిలియన్ల డాలర్ల ఆర్థిక మద్దతు ఇచ్చింది. ఇంకా ఇస్తామంటూ తాజా కీవ్ పర్యటనలో అధ్యక్షుడు బైడెన హామీ ఇచ్చారు. యూకే, జర్మనీ, కెనడా తదితర దేశాలు తమ వంతు సహకారం అందిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. రానున్న రోజుల్లో దాడుల పరంగా రష్యా మరింత దూకుడు పెంచొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు ఎలాంటి దాడులనైనా ఎదుర్కోవడానికి తాము సిద్ధమని, రష్యా ఆధీనంలోని ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఉక్రెయిన చెప్తోంది.

# హిమాచల్.. ఉత్తరాఖండ్‌ల్లో ఏ క్షణంలోనైనా
# తీవ్ర భూకంపం.. ఎన్జీఆర్ఐ వార్నింగ్ బెల్స్!

హిమాలయ పర్వత శ్రేణుల పరిధిలోని హిమాచల్ ప్రదేశ్-ఉత్తరాఖండ్ తోపాటు నేపాల్ వరకు ఏ క్షణంలోనైనా తీవ్ర భూకంపం సంభవించవచ్చునని ఎన్జీఆర్ఐచీఫ్ సైంటిస్ట్ డాక్టర్ పూర్ణచంద్రరావు హెచ్చరికలు జారీ చేశారు. ఏక్షణంలోనైనా హిమాలయ పర్వత శ్రేణుల పరిధిలో భారీ భూకంపం సంభవించే ప్రమాదం పొంచి ఉందని నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ (ఎన్జీఆర్ఐ) అంచనా వేసింది. ఈ భూకంపం వల్ల సమీప భవిష్యత్‌లో ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలతోపాటు నేపాల్‌లో తీవ్ర ప్రతికూలప్రభావం పడుతుందని ఎన్జీఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌పూర్ణచంద్రరావు మీడియాకు చెప్పారు. శక్తిమంతమైన కట్టడాల వల్ల ఆస్తి, ప్రాణనష్టం సంభవిస్తుందని, దీన్ని నివారించాల్సి ఉందన్నారు. వివిధ ఫలకాల పరిధిలో భూమి ఉపరితలం కదులుతున్నదని పూర్ణచంద్రరావు తెలిపారు. ప్రతియేటా భారత ఫలకం ఐదు సెంటీమీటర్లు కదులుతున్నదని చెప్పారు. ఇది హిమాలయ పర్వత శ్రేణులపై ఒత్తిడి పెంచిందన్నారు. ఉత్తరాఖండ్ పరిధిలో 18 సిస్మోగ్రాఫ్ స్టేషన్ల నెట్‌వర్క్ మాకు ఉంది. హిమాచల్ ప్రదేశ్-నేపాల్-ఉత్తరాఖండ్‌లోని పశ్చిమ ప్రాంతాల మధ్య భౌగోళిక అంతరాయం ఏర్పడిందని నివేదికలు అందాయి.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com